17 . 2. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 253 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవాని శంకర్.

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:

# గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక

- ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా
- హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం
- ఎక్స్ అఫీషియో సభ్యుల బలంతో కాంగ్రెస్ పైచేయి
- ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్
- కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన
- కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి
- కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా






**హైదరాబాద్,ఫిబ్రవరి16 వెలుతురు:** తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేవంత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా వేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి

## నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

- రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు
- సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,ఫిబ్రవరి16 వెలుతురు:** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది.

## కేంద్ర నిధులపై దృష్టి పెట్టండి

### అధికారులకు సిఎస్ ఆదేశాలు



## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

- ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు
- రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి
- మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,ఫిబ్రవరి16 వెలుతురు:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా

## ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

### ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ ఆహ్వానం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16 వెలుతురు:** దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

### ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ



**హైదరాబాద్,ఫిబ్రవరి16 వెలుతురు:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ

## శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

- విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం,
- ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ

### సీఎం గారూ మీరు మొదలుపెట్టిన ఆటకు

# నేను ముగింపునిస్తా

- బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి సీఎం, మంత్రులు చేసిన కుట్రలన్నీ తెలుసు
- కంటికి కన్పించిన కుట్రలెన్నో చేశారు...
- బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల ఎదుట వాళ్ల కుట్రలు పటా పంచలైనయ్
- కొంతమంది చిటికెలు వేసి ఇది రాజకీయం అని హేళన చేశారు, చివరకు ఏమైంది?
- చివరకు మీరు (సీఎం) సాధించిందేమిటి?
- మీ మధ్య జరిగిన చీకటి ఒప్పందాలేమిటి?
- రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల అమలుపై ఇక రిక్వెస్టుల్లేవ్
- మీ మెడలు వంచేదాకా పోరాడుతూనే ఉంటాం
- కరీంనగర్ వేదికగా బండి సంజయ్, బీజేపీ సైనికుల దమ్ము ఏందో చూపిస్తాం
- కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేయాలనే కార్యకర్తల కల నెరవేరినందుకు వెరీ హ్యాపీ
- సీఎం రేవంత్ సహా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...

### నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు






**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 16:** సీఎం రేవంత్ రెడ్డి గారూ మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలు లేవు. అయినా బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ

### ఒకరిది విజన్ మరొకరిది ఇన్నోవేషన్

## కానీ స్టైల్ ఒక్కటే!

**అమరావతి వెలుతురు ఫిబ్రవరి 16:**



బిలియన్ల సామ్రాజ్యాన్ని ఏలే బిల్ గేట్స్ సూట్ వేసినా, మన 'విజనరీ' చంద్రబాబు గారు తన మార్క్ షర్ట్ వేసినా... వారి నడకలో ఒక రాజసం, చూపులో రేపటి భవిష్యత్తు కనిపిస్తోంది. అదే స్నేహం, అదే ఆప్యాయత. ఇద్దరు దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కిక్కే వేరు. ఒకరు టెక్నాలజీతో ప్రపంచాన్ని మార్చిన బిల్ గేట్స్,

## పౌరసేవల తీరు ప్రశంసనీయం

- డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా
- ఆర్టీజీఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్
- టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ
- ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు

**అమరావతి,ఫిబ్రవరి16 వెలుతురు:** డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్




కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు

### ఇక శరవేగంగా

## నిజామాబాద్ అభివృద్ధి

### ప్రత్యేక నిధులతో ప్రాధాన్యం ఇస్తామన్న మంత్రి ఉత్తమ్



**నిజామాబాద్,ఫిబ్రవరి16 వెలుతురు:** నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం నిధులు ప్రత్యేక కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

## కేంద్ర నిధులపై దృష్టి పెట్టండి

**హైదరాబాద్,ఫిబ్రవరి16( వెలుతురు):**

కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధులు మార్చి నెలాఖరులోగా సమీకరించుకునేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎస్ఎన్ఎ నిధులు, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్, ఇతర పథకాల క్రింద రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించి, దీనిపై ఢిల్లీలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకొని సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్య, వైద్యారోగ్య,గిరిజన సంక్షేమ శాఖల వారీగా కేంద్రం నుంచి సుమారు 15 వేల కోట్ల రూపాయిలు రావాల్సి ఉందని, వీటిని సమీకరించుకొని రాష్ట్రంలోని పెండింగ్ పనులకు ఖర్చు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2, 3 తేదీల నుండి జూన్2వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై వివిధ డిపార్టుమెంట్ల వారీగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్ విభాగాలలో ఈ ప్రణాకను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇటీవల గ్రామపంచాయతీ, మున్సిపల్ లోకల్ బాడీస్ ఎన్నికలు ముగిసినందున ఎన్నికైన వార్డుమెంబర్లు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సలర్స్, కార్పొరేటర్స్ తదితర ప్రజాప్రతినిధులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించేందుకు ఈ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక(100 డేస్ యాక్షన్ ఎ÷-లాన్) ఉపకరిస్తుందని సిఎస్ తెలిపారు. గ్రామాల్లో,పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, రోడ్ల మరమ్మతులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండాకు తగు చర్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని సూచించారు. రానున్న కేబినెట్ సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను రేపటిలోగా సమర్పించాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, సి.వీ.ఆనంద్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, అహ్మద్ నదీమ్, ఎన్. శ్రీధర్, యోగితారాణా, కార్యదర్శులు క్రిస్టినా చొంగ్తు, టికె శ్రీదేవి, స్టీఫెన్ రవీంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా

## పౌరసేవల తీరు ప్రశంశనీయం

వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, దయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

## శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16 :**

కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టేందుకు 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టడానికి ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ అంశంపై ఏప్రిల్ 7న ఉదయం 10.30 గంటలకు విచారణ ప్రారంభమవుతుందని తెలిపింది. శబరిమలతో పాటు దర్గాలు, మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశం, ఇతర మతస్థుల్ని పెళ్లాడే పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవడం వంటి అంశాల పైనా విచారణ జరపనుంది. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటుచేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

## ఒకరిది విజన్ మరొకరిది ఇన్నోవేషన్.. కానీ స్టైల్ ఒక్కటే!

మరొకరు అదే టెక్నాలజీ ఫలాలను సామాన్యుడికి చేరువ చేసి హైదరాబాద్ రూపురేఖలు, తెలుగు వారి జీవితాలు మార్చిన చంద్రబాబు నాయుడు. ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక కాదు, రెండు దిగ్గజాల అనుబంధం. ప్రతి క్షణం కోట్ల రూపాయలు వచ్చి పడే మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ లోకానికి నాడు రాజు అయితే, ఆ రాజుని మన గడ్డపైకి రప్పించి, తెలుగు నేల మీద ఐటీ విత్తనాలు నాటిన ఘనత చంద్రబాబు గారిది. వీరు పక్కపక్కన నడుస్తుంటే ఆనాటి రోజులు గుర్తొస్తున్నాయి. స్టైల్ అంటే బ్రాండెడ్ బట్టలు కాదు... ప్రపంచాన్ని మార్చగలిగే వారి కాన్ఫిడెన్స్, నడక!

## సీఎం గారూ మీరు మొదలుపెట్టిన ఆటకు

# నేను ముగింపునిస్తా

పటాపంచలైనయ్. క్రికెట్ లో ఇండియాపై పాకిస్తాన్ ఘన విజయం సాధించినట్లుగానే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో... మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా... మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం... నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే....

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి?

మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా ఉంది.

నిన్న క్రికెట్ లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం సాధించింది. కరీంనగర్ గడ్డపై జరిగిన ఈ మున్సిపల్ కబడ్డీ ఆటలో ఇతర పార్టీలన్న కుట్రలు చేసినా బీజేపీ మేయర్ కప్ గెలుచుకుంది. బీజేపీని ఓడించేందుకు చెప్పలేని, కంటికి కన్పించని కుట్రలెన్నో జరిగాయి. అధికారం చేతిలో ఉంది కదా అని... బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా... మమ్మల్ని ఓడించేందుకు కుట్రలు జరిగాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ కలిసి రెండ్రోజులుగా జరుగుతున్న కుట్రలను చూసి ప్రజలే విస్తుపోయారు. ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటున్నారా? అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది.

రాష్ట్రంలో అధికార మార్పిడి జరగాలన్నా, తెలంగాణ వచ్చినా కరీంనగర్ వేదికగా మార్పు మొదలైన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంటే రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటై కుట్ర చేశాయి. కానీ మేం ప్రజల సహకారం, అమ్మవారి ఆశీస్సులతో ఆ కుట్రలన్నీ భగ్నం చేశాం.

2005లో ఇదే రోజున నేను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైనప్పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించుకున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు, నీతిమంతులు... అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా లక్ష్యం. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నా.

కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పునిచ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.

బాధాకరమైన విషయం ఏంటంటే... బీజేపీకి మేయర్ పదవి రాకుండా ఉండేందుకు జరిగిన కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భాగస్వాములు కావడం ఆశ్చర్యం కలిగించింది. గత రెండ్రోజులుగా అనేక కుట్రలు చేశారు. ఇబ్బంది పెట్టారు. నేను నమ్ముకున్న అమ్మవారి ఆశీస్సులు, ఎములాడ రాజన్న, కొండగట్టు అంజన్న, పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవార్ల దీవెనలతో వాటిని అధిగమించినం.

నేనడుగుతున్నా... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి?

మున్సిపల్ ఎన్నికలకు ముందు వాళ్లు(కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం) ఆట స్టార్ట్ చేశారు. బీజేపీ ఆ ఆటకు ముగింపు ఇవ్వబోతున్నా. ముఖ్యంగా కాంగ్రెస్ కు ఛాలెంజ్ విసురుతున్నా... ఎక్కడికక్కడ 6 గ్యారంటీలను అమలు చేసేదాకా మీ మెడలు వంచుతాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతాం. అందుకు కరీంనగరే వేదిక కాబోతోంది.

గత రెండ్రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను చూసి మేం భయపడలే. కనీస వ్యూహం, ఎత్తుగడలకు లేకుండా వ్యవహరించిన తీరును చూసి మేమంతా నవ్వుకున్నాం. ఈ విషయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల పంథాను చూసి అభినందించకుండా ఉండలేకపోతున్నా. ప్రజాస్వామ్య తీర్పును శిరసావహించాలనే ఉద్దేశంతో పార్టీ నిర్ణయానికి భిన్నంగా వ్యవహరించిన తీరు గొప్ప విషయం.

ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోవడానికి, బీజేపీ సైనికులను అడ్డుకోవడానికి హైదరాబాద్ శివారులోని లియోనియో రిసార్ట్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేయని కుట్రలు లేవు. అయినా ఏం సాధించారు? ఒక్క బండి సంజయ్ ను అడ్డుకోలేకపోయారు? బీజేపీ సైనికులను అడ్డుకోలేకపోయారు? కాంగ్రెస్ మేయర్ ఎన్నికలో ఎలాంటి కుట్ర లేదని, కాంగ్రెస్ కు సంబంధం లేదని ముఖ్యమంత్రి చెప్పే దుమ్ముందా? మీ కుట్ర ఉందని నేను నిరూపిస్తా.

కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయం పూర్తిగా సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విషయంలో ఆయన చేయని సాయం లేదు. హ్యాట్సాఫ్... జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సహకరించారు. వారికి ధన్యవాదాలు. కరీంనగర్ గెలుపుకు ప్రధాన కారణం నరేంద్రమోదీ ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధే కారణం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిది. వీరితోపాటు కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారు. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి బీజేపీ కార్యకర్తలు వచ్చి కరీంనగర్ లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తీరు అభినందనీయం.

## నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్ట్స్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

## గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక

నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణెళిశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులుపై సీపీఐ, కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్గా గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇకపోతే హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదావేస్తున్న ట్లు అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఇంద్రేశం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు, జనగామ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, ఇబ్రహీం పట్నం, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బల్దియాలో చైర్మన్, వైస్ చైర్మనేపేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. 12 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఒక్క ఇండి పెండెంట్ కౌన్సిలర్ మాత్రమే సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు బీజేపీ సభ్యులు, నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు. దీంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. బీజేపి, బీఆర్ఎస్ ల మధ్య జరిగిన మంతనాలు సయోధ్య కుదరలేదని తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్‌ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండు గంటలు సేపు అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉదయం 10.30గంటలు కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సిన కౌన్సిలర్లు..12.00 గంటల వరకు కూడా ఎవరు రాలేదు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మందమర్రి తహసీల్దార్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు. అయితే బీజేపీని ఓడించేందుకు బీఅర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.

వెలుతురు

# అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య అరెస్ట్ జైలుకు తరలింపు



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను సుబేదార్ పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా : అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను హనుకొండ జిల్లా సుబేదారి పోలీసులు నిన్న రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.జడ్జి ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.అక్షర చిట్ ఫండ్ సంస్థలో చిట్టీలు వేసిన వందలాది మంది భాదితులకు చిట్టి గడువు ముగిసిన కూడా యాజమాన్యం డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా మంది బాధితులు సుబేదారి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు పై పలు కేసులు నమోదు చేసి, రెండు సార్లు జైలుకు కూడా పంపించారు. మరో రెండు కేసుల్లో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. శ్రీవిద్య అమెరికా నుంచి వస్తుండగా బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరుపరిచి నర్సంపేట జైలుకు తరలించునట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

# జెపి జెడీ జీవితాలు నేర్పిన పాఠాలు

## - అధికార పదవి కన్నా, ప్రజా విశ్వాసమే గొప్పది

- మన సమాజంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అంటే మేధస్సు, క్రమశిక్షణ, దూరదృష్టి అనే ప్రతీక.
- అలాంటి ఇద్దరు ప్రముఖులు (జెపి), (జెడీ) తమ ఉన్నత ఉద్యోగాలను వదిలి రాజకీయాల్లోకి వచ్చారు. లక్ష్యం ఒక్కటే సమాజ మార్పు.
- కానీ రాజకీయాల్లో ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయారు. దీనిని పరాజయంగా చూడాలా? లేక సమాజానికి ఇచ్చిన గొప్ప పాఠంగా భావించాలా?

ారి ప్రయాణం చెబుతున్న నిజాలు

- తెలివితేటలు ఉన్నంత మాత్రాన ప్రజా నాయకత్వం సాధ్యం కాదు.
- ప్రజా భావజాలం అర్థం చేసుకోవడం రాజకీయాల్లో కీలకం.
- నీ పార్టీ సిద్ధాంతం నీకు గొప్ప కావచ్చు, కాని ప్రజలకు అది అవసరం లేదు.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
సిద్ధాంతం మాత్రమే సరిపోదు ప్రజలతో అనుబంధం, మమేకం, ప్రజల పట్ల మాట తీరు, నీ ప్రవర్తన, నీ పద్ధతి, నీ నడవడిక యిది గమనిస్తారు. వ్యవస్థను మార్చాలంటే ప్రజలే మారాలి. వారి ప్రయాణం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది. పదవి గొప్పది కాదు, ప్రజల విశ్వాసమే నిజమైన విజయము. విమర్శించడం సులభం. ప్రయత్నించడం కష్టం. అందుకే ప్రయత్నించిన వారిని చరిత్ర గౌరవిస్తుంది.
మీ అభిప్రాయం ఏమిటి?
వారు రాజకీయాల్లో విఫలమయ్యారా? లేక సమాజానికి మార్గదర్శకులా?

**కామెంట్:-**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కుల రాజకీయశీ, డబ్బు రాజకీయం యిది ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అలా అని వంద శాతం అదే కాదు. రాజకీయ అనిశ్చితి లేదు, అణిచివేత లేదు, దుర్మార్గం లేదు, క్రమశిక్షణ, ముందుచూపు, విజన్ ఉన్న నాయకత్వం ఉండటం వలన అవకాశం రాలేదు, అంతకు మించి ప్రజలు వీళ్ళని రాజకీయ నాయకులు లా చూడలేదు, ఒక విజ్ఞానవంతులు లా చూశారు, ప్రజలు ఏమి పక్కన పెట్టలేదు, రాజకీయ శూన్యం లేదు అంతే, అయినా ప్రజా సేవ కు రాజకీయాలు ఒక్కటే వేదిక కాదు, పలు రకాల మార్గాలు ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధి కి వారి యిద్దరి సలహాలు, సూచనలు అవసరం స్వీకరిద్దాం.

# పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు



గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 'నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక ఈ అవమానాన్ని భరించలేను

- పార్టీలో కొనసాగడం కష్టంగానే ఉంది
- జగిత్యాలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు రాసిచ్చారు
- మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆవేదన




**జగిత్యాల,ఫిబ్రవరి16 వెలుతురు:**
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని, అవమానాలు ఇంకెంతకాలం భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. ఛైర్మన్ పదవి ఎవరికి ఇస్తారన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు సమాచారం. ఈ ఎన్నిక ముగింపు కాదు.సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉన్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా అంటూ ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. తన ప్రతిపాదనను కాదని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన కలత చెందారు. తన వర్గానికి చెందిన వ్యక్తికి కాకుండా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయడాన్ని ఆయన అవమానంగా భావిస్తున్నారు. 'నా గురించి, పార్టీతో నాకు ఉన్న అనుబంధం గురించి మీకు తెలుసు. పార్టీలో కొనసాగాలనే విషయంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన ఎవరో వచ్చి మా మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మా హక్కులను కాలరాస్తున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను కాపాడలేకపోతున్నా. ఈ క్షోభ ముగింపు కాదు. ఈ వేధింపులు భరిస్తూ పార్టీలో కొనసాగగలుగుతామా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ వేధింపులు భరించగలుగుతానా? ఎంత కాలం భరించగలుగుతాను? దీనికి పరిష్కారం ఏంటి? అని కూడా ఊహించలేకపోతున్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం



భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు.

ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.



# సంపాదకీయం.. పక్కా నీటి ప్రణాళికలే మేలు !

పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన



అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ÷ూష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గు చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్దంగా సాగాల్సిన విషయం. ఇందుకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

## రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**- ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం**




**జయపుర,ఫిబ్రవరి16( వెలుతురు):**
రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని కర్మాగారాల్లో పని చేస్తున్నవారిని ఖాళీ చేయించామన్నారు. ఈ ప్రమాదంలో సజీవదహనమైన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు కార్మికులు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. ప్రమాదంలో రూ.లక్షలు విలువ చేసే వస్తువులు, యంత్రాలు బూడిదయ్యాయన్నారు. ఫ్యాక్టరీలో నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

## వరాహనది ఉత్తరవాహిని తీరంలో భక్తుల సందడి

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు**

**అనకాపల్లి,ఫిబ్రవరి16( వెలుతురు):**



మహాశివరాత్రిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా బలిఘట్టంలో పవిత్ర ఉత్తర వాహిని తీరానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఆదివారం రాత్రి జాగరణ చేసిన భక్తులంతా సోమవారం పుణ్యస్నానాలు ఆచరించేందుకు వరాహనది ఉత్తర వాహిని తీరానికి భారీగా విచ్చేశారు. అనంతరం వారంతా బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పుణ్యస్నానాలకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్వయంగా పాల్గొని భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు.

## ప్రజల తీర్పును వక్రీకరించే రాజకీయ వ్యూహాలు

# ప్రజాస్వామ్యానికి ముప్పు..!



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*ప్రజాస్వామ్యం ప్రజల పాలన అని పుస్తకాలలో వ్రాసుకుంటాం. ఎన్నికలే ప్రజాస్వామ్యానికి ప్రాణం అని ఉపన్యాసాల్లో చెబుతాం. కానీ నేటి భారత రాజకీయ వాస్తవంలో ప్రజల పాలన ఎక్కడుంది? ప్రజల తీర్పు నిజంగా ప్రజల సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందా? లేక రాజకీయ వ్యూహాలు, కార్పొరేట్ మీడియా, సోషల్ మీడియా ట్రోలింగ్, కులమత భావోద్వేగాలు కలసి ప్రజల మనస్సులను ముందుగానే ప్రోగ్రామ్ చేస్తున్నాయా? ఈ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పాలంటే ప్రజల తీర్పు ఈ రోజుల్లో ప్రజలదే కాకుండా రాజకీయ శక్తుల ప్రయోగశాలగా మారిపోయిందని అంగీకరించాల్సిందే.ప్రజాస్వామ్యం ఒక యంత్రం కాదు. అది జీవంతమైన సామాజిక ఒప్పందం. ప్రజలు ఆలోచిస్తారు, ప్రశ్నిస్తారు, నిర్ణయిస్తారు. కానీ ప్రజల ఆలోచనలను ముందుగానే మలుపు తిప్పితే, ప్రశ్నలను అణచివేస్తే, నిర్ణయాలను భయంతో లేదా ఆశతో కొనుగోలు చేస్తే అది ప్రజాస్వామ్యం కాదు, అది ప్రజాస్వామ్యాన్ని నటించే రాజకీయ రంగస్థలం మాత్రమే.భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం అని గర్వంగా చెప్పుకుంటాం. ఓటర్ల సంఖ్యలో, ఎన్నికల పరిమాణంలో, రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రచార యంత్రాంగంలో ప్రపంచానికి మించిన వ్యవస్థ. కానీ ఈ ప్రజాస్వామ్యం లోపల ప్రజల సంకల్పం ఎంతవరకు స్వేచ్ఛాయుతంగా రూపుదిద్దుకుంటుందో ఎవరు పరిశీలిస్తున్నారు? ప్రజల తీర్పు ప్రజల ఆలోచన ఫలితమా, లేక ప్రపగాండా ఫలితమా అనే ప్రశ్నకు సమాధానం వెతకడం ఈ కాలపు అత్యవసర ప్రజాస్వామ్య కర్తవ్యం.నేటి రాజకీయ వ్యూహాలు ప్రజల మనస్సును ముందుగానే ఆక్రమించేందుకు శాస్త్రీయంగా రూపొందించబడుతున్నాయి. సోషల్ మీడియా డేటా అనాలిటిక్స్, బిహేవియరల్ సైకాలజీ, మాస్ కమ్యూనికేషన్ టెక్నిక్స్,రాజకీయ ఇంజనీరింగ్ సాధనాలు. ప్రజల భయం, కోపం, గర్వం, ఆశ. ఒకప్పుడు రాజకీయాలు ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేవి. ఇప్పుడు ప్రజల అభిప్రాయాలను రాజకీయాలు సృష్టిస్తున్నాయి. ఇదే ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర మలుపు.*

**ఫేక్ న్యూస్ ఈ కాలపు రాజకీయ అబద్ధపు అణుబాంబ్.**

అబద్ధం ఒకసారి కాదు, పదిసార్లు కాదు, లక్షసార్లు పునరావృతమైతే అది ప్రజల మనస్సులో నిజంగా మారిపోతుంది. రాజకీయ పార్టీలు, అనుబంధ మీడియా, ట్రోల్ ఆర్మీలు కలిసి ఒక సమాంతర వాస్తవికతని నిర్మిస్తున్నాయి. వాస్తవం కాదు, కథనం ముఖ్యమయ్యింది. సమస్యలు కాదు శత్రువులు ముఖ్యమయ్యారు. ప్రజల ఓటు భవిష్యత్తుపై కాకుండా భయంపై ఆధారపడుతోంది. ప్రజాస్వామ్యం తార్కిక నిర్ణయం కాకుండా భావోద్వేగ ప్రతిచర్యగా మారుతోంది.

భారత సమాజం అనేక విభజనలతో కూడిన సమాజం. కులం, మతం, భాష, ప్రాంతం,అన్ని చారిత్రక వాస్తవాలు.కానీ ప్రజాస్వామ్యం ఈ విభజనలను సమానత్వం, న్యాయం ద్వారా అధిగమించాలి. కానీ రాజకీయాలు వాటినే ఆయుధాలుగా మార్చాయి. కులాన్ని ఓటు బ్యాంకుగా, మతాన్ని రాజకీయ ధ్రువీకరణగా, ప్రాంతీయ భావాన్ని అధికార యంత్రాంగంగా మార్చాయి. ప్రజలు పౌరులుగా కాదు, కులాలుగా, మతాలుగా, ప్రాంతాలుగా ఓటు వేస్తున్నారు. ప్రజాస్వామ్యం పౌరుల పాలన నుంచి సమూహాల గణితంగా మారిపోయింది.

మీడియా ప్రజాస్వామ్యంలో నాలుగవ స్థంభం అని పుస్తకాల్లో చదివాం. కానీ నేటి మీడియా పెద్ద భాగం రాజకీయ ప్రాజెక్టుల భాగస్వామిగా మారింది. టీవీ స్టూడియోల్లో ప్రజల సమస్యలపై కాదు, రాజకీయ ప్రపగాండాపై చర్చలు. యూట్యూబ్ ఛానళ్లలో నిజం కాదుసంచలనాత్మకత . పత్రికల్లో పరిశోధనాత్మక జర్నలిజం కాదు పత్రికా ప్రకటనలు . కార్పొరేట్ యాజమాన్యం, ప్రభుత్వ ప్రకటనలు, రాజకీయ ఒత్తిడి, కలుస్తోంది. ప్రజల తీర్పు స్వేచ్ఛాయుతంగా ఉండాలంటే ప్రజలకు స్వతంత్ర సమాచారం అవసరం. కానీ సమాచారం రాజకీయ వస్తువు అయింది.

డబ్బు భారత రాజకీయాల అసలు రాజ్యం. ఎన్నికల ఖర్చులు వేల కోట్లకు చేరాయి. ఓటు కొనుగోలు, మద్యం, బహుమతులు, ఉచిత హామీలు, ఎన్నికల వ్యూహాలుగా మారాయి. ప్రజల సంకల్పం విలువ తగ్గిపోయింది; మార్కెట్ విలువ పెరిగింది. ప్రజాస్వామ్యం ధనస్వామ్య రాజకీయంగా మారుతోంది. ప్రజలు పౌరులుగా కాదు, వినియోగదారులుగా రాజకీయాలకు అవసరం. పాలన విధానాలు ప్రజల అవసరాలపై కాకుండా కార్పొరేట్ ప్రయోజనాలపై ఆధారపడుతున్నాయి.

చరిత్ర మనకు హెచ్చరిస్తోంది. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యం బహిరంగంగా అణచివేయబడింది. కానీ నేటి ప్రజాస్వామ్యం మౌనంగా అణచివేయబడుతోంది. రాజ్యాంగ హక్కులు కాగితాలపై ఉన్నా, ప్రజల ఆలోచనలపై దాడి జరుగుతోంది. ఒకప్పుడు సెన్సార్ చట్టాల ద్వారా, ఇప్పుడు కథన నియంత్రణ ద్వారా. ఇది మరింత ప్రమాదకరం, ఎందుకంటే ప్రజలు తమ స్వేచ్ఛ కోల్పోయినట్టు కూడా గ్రహించడం లేదు. 2014 తర్వాత భారత రాజకీయాల్లో డిజిటల్ రాజకీయాల యుగం ప్రారంభమైంది. సోషల్ మీడియా ప్రజలతో నేరుగా మాట్లాడే సాధనం కాదు, ప్రజల మనస్సును మలుపు తిప్పే సాధనం. అల్గారిథమ్‌లు ధ్రువణీకరణ ను ప్రోత్సహిస్తాయి. తీవ్ర ఆర్థిక వ్యవస్థ రాజకీయాలకు లాభం. ప్రజల తీర్పు డేటా సైన్స్ ద్వారా ముందుగానే అంచనా వేసి, మలుపు తిప్పే స్థాయికి రాజకీయ వ్యూహాలు చేరాయి. ప్రజాస్వామ్యం బిగ్ డేటా ప్రయోగశాలగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రజల తీర్పు ఎలా కథనం ల చేతిలో మలుపు తిప్పబడిందో స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్ర ఉద్యమ భావాలు, కుల సమీకరణలు, మీడియా ప్రచారంఅన్ని ఎన్నికలు నిర్ణయించే కారకాలు. అభివృద్ధి విధానాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అసలు అంశాలు రెండవ స్థానం. ప్రజల తీర్పు ప్రజల జీవన నాణ్యతపై కాకుండా రాజకీయ కథనాలపై ఆధారపడుతోంది. డా. అంబేద్కర్ ప్రజాస్వామ్యాన్ని కేవలం రాజకీయ వ్యవస్థగా కాకుండా సామాజిక ప్రజాస్వామ్యంగా నిర్వచించారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరత్వం లేకుండా ప్రజాస్వామ్యం అర్థం లేదన్నారు. పూలే ప్రజల అవగాహననే ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. నెహ్రూ తార్కికత, శాస్త్రీయ దృష్టి ప్రజాస్వామ్యానికి అవసరమని నొక్కి చెప్పారు. కానీ నేటి రాజకీయాలు అవగాహన కాదు, అజ్ఞానం, తార్కికత కాదు, భావోద్వేగం, సమానత్వం కాదు, ధ్రువీకరణ – అన్నీ పదోన్నతి పొందాయి.

ప్రజల తీర్పు వక్రీకరించబడితే ప్రజాస్వామ్యం ఖాళీ ఆచారం అవుతుంది. ఎన్నికలు జరుగుతాయి, ప్రభుత్వాలు మారుతాయి, కానీ ప్రజల జీవితం మారదు. ప్రజల నమ్మకం వ్యవస్థపై తగ్గుతుంది. రాజకీయాలపై నిరాశ పెరుగుతుంది. ప్రజాస్వామ్యం అలసత్వానికి గురవుతుంది. ఈ అలసత్వమే నియంతృత్వానికి ఆహ్వానం.

ఈ పరిస్థితిలో ప్రజల పాత్ర అత్యంత కీలకం. ప్రజాస్వామ్యం నాయకుల చేతుల్లో కాదు, ప్రజల చేతుల్లో ఉంది. సమాచారం నిర్ధారించాలి. భావోద్వేగాలకు లోనుకాకుండా ఆలోచించాలి. ఓటు హక్కును మార్కెట్ లావాదేవీగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. ప్రజాస్వామ్యం రోజుకు ఒకసారి ఓటు వేయడం కాదు; ప్రతిరోజూ ప్రశ్నించడం.

సంస్థల బాధ్యత కూడా అంతే కీలకం. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, మీడియా నియంత్రణ సంస్థలు ,ప్రజాస్వామ్య రక్షకులు. కానీ ఈ సంస్థలపై రాజకీయ ఒత్తిడి పెరిగితే ప్రజాస్వామ్యానికి రక్షణ గోడలు కూలిపోతాయి. ప్రజాస్వామ్యం వ్యక్తుల మీద కాదు, సంస్థల మీద నిలబడుతుంది. సంస్థలు బలహీనమైతే ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. ప్రజాస్వామ్యాన్ని పునరుజ్జీవింపజ ేయాలంటే రాజకీయ విద్య, పౌర విద్య, మీడియా సాక్షరత, ఎన్నికల నిధుల పారదర్శకత, సోషల్ మీడియా బాధ్యత అన్ని అవసరం. ప్రజల పాల్గొనడం పెరగాలి. ప్రజాస్వామ్యం ప్రేక్షకుల సంఖ్య కాదు పాల్గొనడం.ప్రజల తీర్పు పవిత్రమైనది. అది ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆ తీర్పును వక్రీకరించే ప్రతి రాజకీయ వ్యూహం ప్రజాస్వామ్యంపై దాడి. ఈ దాడి మౌనంగా జరుగుతోంది. కానీ మౌనం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర శత్రువు. ప్రజాస్వామ్యం ఓటు పెట్టే హక్కు మాత్రమే కాదు; సత్యాన్ని తెలుసుకునే హక్కు, తార్కికంగా ఆలోచించే బాధ్యత, భవిష్యత్తును నిర్మించే సంకల్పం. ప్రజల తీర్పు ప్రజలదే కావాలి. రాజకీయాలది కాదు. ప్రజల మనస్సు స్వేచ్ఛాయుతంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిజమైన ప్రజల పాలన అవుతుంది. లేకపోతే ప్రజాస్వామ్యం పేరు మాత్రమే, వాస్తవం రాజకీయ ప్రయోగశాల.

# దివ్యాంగురాలికి మొబైల్ సహాయం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ జవహర్ నగర్ (వెలుతురు న్యూస్):**
తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో జవహర్ నగర్ సిపిఐ కాలనీలో నివసిస్తున్న నిరుపేద దివ్యాంగురాలు నికితకు మొబైల్ ఫోన్ అందించిన ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ వీర కృష్ణ తేజ ,లక్ష్మి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సహాయం అందజేశారు. సమాజ సేవకురాలు ఎన్ సి గ్రూప్ లక్ష్మి తన మనవడు దత్విక్ చారి జన్మదిన సందర్భంగా అందజేశారు. లక్ష్మి అక్క గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రంగాల్లో ఉన్న నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ సి గ్రూప్ లక్ష్మి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీ కమిటీ మెంబర్స్ జగన్ ప్రశాంత్, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు, స్థానిక సీనియర్ జర్నలిస్టులు బలగం సీఈవో చింతల విజయ్ దుర్గం స్వామి, రఘు, శాగంటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సహకారానికి దివ్యాంగుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# పూర్తయిన మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్ లను ఎన్నిక చేసారు. ఆలియాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా కంటం శిరీష అలియాస్ కంటం శ్వేత (కాంగ్రెస్), వైస్ ఛైర్మన్‌గా కన్ రెడ్డి మాలతి (బిజెపి ) ఎన్నికైన వారితో ప్రత్యేక అధికారి జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి హరిష్ బాబు ప్రమాణ స్వీకారం చేయించారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ గా జామురవి (బిఆర్ఎస్), వైస్ ఛైర్మన్ గా మొరుగుబాయి శశిరేఖ (బిఆర్ఎస్) ఎన్నికైన వారితో ప్రత్యేక అధికారి జిల్లా కోఆపరరేటివ్ అధికారి నాగలింగ చారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎల్లంపేట మున్సిపాలిటి ఛైర్ పర్సన్ గా లావుద్య శ్రీదేవి(బిఆర్ఎస్), వైస్ ఛైర్మన్ గా మేకల రజిత (బిజెపి) ఎన్నికైన వారితో ప్రత్యేక అధికారి జిల్లా పంచాయుతీరాజ్ ఇంజనీర్ చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

# నూతన కౌన్సిలర్ల కు సన్మానం చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)ఫిబ్రవరి 16**
ఇటీవల జరిగిన కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ముగ్గురు నూతన కౌన్సిలర్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సోమవారం నాడు అభినందించారు. 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత, 1వ వార్డ్ కౌన్సిలర్ గడ్డమిది మహేష్, 21వ తాటి లావణ్య ప్రసాద్ లను పీసీసీ ప్రధాన కార్యదర్శి సన్మానించారు. వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కు పెద్దపీట వేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కోరారు. వార్డుల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని కోరారు.

# కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఇప్ప ఉమారాణి,వైస్ చైర్మన్ గా కాసర్ల గోదావరి ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)ఫిబ్రవరి 16**





కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఇప్ప ఉమా రాణి,వైస్ చైర్మన్ గా కాసర్ల గోదావరి ఎన్నికయ్యారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికలు పూర్తి కాగా కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. అనంతరం చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికను అధికారులు చేపట్టారు. 49 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ గా స్వతంత్ర అభ్యర్థి 38 వ వార్డు కౌన్సిలర్ ఇప్ప ఉమారాణి పేరు ప్రతిపాదించగా 29 వ వార్డు కౌన్సిలర్ బలపరిచారు.స్వతంత్ర అభ్యర్థికి కాంగ్రెస్ నుంచి 19 మంది కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నుంచి 11 మంది,స్వతంత్ర అభ్యర్థులు 3 చేయి లేపి ఓటు వేశారు.అలాగే బి జే పి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్ కు ఎం ఎల్ ఏ తో సహ బి జే పి కి చెందిన 17 మంది కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. దాంతో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు,స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఇప్ప ఉమారాణి చైర్మన్ గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గా బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి నీ 45 వ వార్డు కౌన్సిలర్ ప్రతిపాదించగా 18 వ వార్డు కౌన్సిలర్ బలపరిచారు.కాంగ్రెస్, బి ఆర్ ఎస్,స్వతంత్ర కౌన్సిలర్ ల మద్దతుతో కాసర్ల గోదావరి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ లతో ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్ మధు మోహన్ ప్రమాణస్వీకారం చేయించారు.

# శంకర్పల్లిలో నూతన మున్సిపల్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారం

**- ఏకగ్రీవంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక**





**శంకర్పల్లి, వెలుతురు ఫిబ్రవరి 16 :**
మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులందరూ సమిష్టిగా పనిచేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా భాగస్వామ్యం కావాలని శంకర్పల్లి మున్సిపాలిటీ ప్రిసైడింగ్ అధికారి మరియు చేవెళ్ల ఇన్‌చార్జ్ ఆర్డీవో వెంకటరెడ్డి సూచించారు. సోమవారం శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రిసైడింగ్ అధికారి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. పార్టీ విప్‌ను అనుసరించి సాత ప్రవీణ్ కుమార్‌ను చైర్మన్‌గా, జులకంటి శ్వేతను వైస్ చైర్మన్‌గా



బీఫారమ్ ఇవ్వడంతో వారి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి కౌన్సిలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలలో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ నాయకత్వంలో పట్టణ అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ జులకంటి శ్వేత లు పట్టణ సమగ్రాభివృద్ధి తమ లక్ష్యమని తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో భారీ ఉత్కంఠ నడుమ యుద్ధ వాతావరణంలో పోలీసుల పహారా మధ్య మున్సిపాలిటీ 23మంది కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

**- 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి హాజరుకాకపోవడంతో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక మంగళవారనికి వాయిదా వేసిన అధికారులు**



ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఆఫీస్ పై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ల దాడి



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు



రాళ్ల దాడిలో ఇబ్రహీంపట్నం ము న్సిపాలిటీ కార్యాలయం కిటికీ అద్దం పగిలిన దృశ్యం




ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయం



ఇబ్రహీంపట్నంలో ఎలాంటి సంఘట నలు జరగకుండా పోలీస్ అధికారు లభారీ బందోబస్తు



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 16:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లుచైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలోభారీ ఉత్కంఠయుద్ధ వాతావ రణంలోభారీ పోలీస్ పహారా మధ్యన ఇబ్రహీంపట్నంమున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొంది న కాం గ్రెస్ పార్టీ 8 మంది కౌన్సిలర్లులు బిఆర్ఎస్ పార్టీ 13మంది కౌన్సిలర్లు బిజెపిపార్టీ కౌన్సిలర్లు 2 స్వతంత్రకౌన్సిలర్ 1మెత్తం24వార్డులకౌన్సిలర్లకు 23 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారంచేశారు ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి 19వవార్డు బి అర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ ఆకులయాదగిరి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు కాక పోవడంతో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక 17వ తేదీ మంగళవారంరోజు11 గంటలవరకు వాయిదా వేసిన అధి కారులు మున్సిపాలిటీకార్యాలయంలో కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసేసమయంలో మున్సిపా లిటీ కార్యాలయంపై రాళ్లతో దాడిచేసి కార్యాలయం కిటికీ లఅద్దాలు ధ్వంసంచేసిన గుర్తుతె లి యని వ్యక్తులు పూర్తిగా బిఆర్ ఎస్ పార్టీకి ఫోరంఉన్నది ఎందుకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక చే యడంలేదుఅని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లుఅధికారులను అడగడంతో బిఆర్ఎస్ కౌన్సి లర్లుకాం గ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మధ్యవాగ్వాదంచోటుచేసుకుంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పోడియంవద్దకు వె ళ్లి అధికారులతో 19వవార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి వచ్చేవరకు చైర్మన్ వైస్ చైర్మన్ఎన్నికచే యవద్దు అని అధికారులతో వాగ్వాదానికిదిగారు మున్సిపాలిటీ కార్యాలయం ముందు19వ వా ర్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి కుటుంబసభ్యులు నాభర్తను కిడ్నాప్ చేశారుఅంటూ ఆకుల యా దగిరిభార్య కుమారుడు మానాన్నను తీసుకురావాలి అని ఆందోళన చేశారు ఇబ్రహీంపట్నం ము న్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇబ్రహీంపట్నంలో యుద్ధవాతావరణం నెలకొం ది ఎలాంటి సంఘటనలు జరగకుండాముందస్తుగా పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏ ర్పాటు చేశారు17వ తేదీ మంగళవారం రోజు 19వవార్డు కౌన్సిలర్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయానికి ప్రమాణస్వీకారం చేయటానికి హాజరు అవుతడ కాడ అసలు చైర్మన్ వైస్ చైర్మ న్ ఎన్నిక జరుగుతుందా జరగదా మళ్లీవాయిదా వేస్తారా మరి కొన్ని గంటలు వేచిచూడాలి

# కౌటికె విఠల్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ బ్రదర్స్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
భారతీయ జీవిత బీమా సంస్థలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా సేవలందిస్తూ అఖిల భారత దేశంలోనే ఉన్నత స్థానంలో ఉండి తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం ఒక అలవాటుగా చేసుకున్న కౌటికె విఠల్ సోమవారం తన విలువైన పాలసీదారులు ఆర్ఎస్ బ్రదర్స్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెయ్యి మంది తో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని ఇతరులతో సహపంక్తి భోజనాల ద్వారా జరుపుతూ వారితో పొందే దీవెనలు తన పాలసీదారునికి లభించి తన పాలసీదారుడు 100 సంవత్సరాలు జీవించాలని సత్సంకల్పంతో ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమము చాలా గొప్పగా విజయవంతమైనది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గల బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద సేవలందిస్తున్న సేవకులకు మరియు అన్నార్తులకు కౌటికే విఠల్ ఆధ్వర్యంలో



తన పాలసీదారులు 100 సంవత్సరాలు జీవించాలని జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న సిర్నా సువర్ణ కు



అభినందనలు తెలుపుతూ వారిచే రిబ్బన్ కటింగ్ కేక్ కటింగ్ చేయించి భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రతీయ జీవిత బీమా సంస్థ హైదరాబాద్ డివిజన్లో గల సిటీ బ్రాంచ్ 16 లో ఉన్న డెవలప్మెంట్ ఆఫీసర్ శంకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కటింగ్ లో మరియు రిబ్బన్ కటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శంకర్ మాట్లాడుతూ జీవిత బీమా సంస్థలో సేవలు అందిస్తున్న డెవలప్మెంట్ ఆఫీసర్ గాని చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గాని లేక ఏజెంట్ గాని తన పాలిసీదారుల జన్మదినోత్సవాలను ఈ విధంగా వెయ్యి మందికి భోజనాలు పెడుతూ జన్మదినోత్సవాలను జరపడం చరిత్రలో ఇదే మొదటిసారి అని అన్నారు .ఈ రోజుల్లో అర్ధాకలితో గడుపుతున్న ఎంతోమందిని మనం చూస్తూ ఉన్నాము కానీ కౌటికె విఠల్ ఒక మంచి ఉద్దేశ్యంతో జరుపుతున్న ఈ కార్యక్రమము ఇప్పటివరకు ఎన్నో వేల మందికి భోజనాలు జరిపించడం చాలా గొప్ప విశేషమని ఈ కార్యక్రమము నిరంతరంగా కొనసాగాలని భగవంతుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలు నిండుగా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమాని సిర్న రాజమౌళి గారి ఏకైక కుమారుడు శ్రీ సిర్న సురేష్, కౌటికె విఠల్ మిత్రుడు అడ్వకేట్ రవి గుప్తా , వారి కౌటికె కావ్య, వారి కుమారులు కౌటికె ఆదిత్య పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# భువనగిరి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 16:**
భువనగిరి పట్టణ కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న బందనాదం బాల ఆకాష్ మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. మృతి చెందిన బాలుడు నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి మండలం ఇనుపాముల ఆవాస గ్రామమైన రాయపురం నివాసి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ మరణం జరిగినట్లు తెలుసుకున్న చిరుమర్తి లింగయ్య, ఆసుపత్రికి చేరుకుని బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, భువనగిరి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న బాల ఆకాష్ మృతికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సంఘటనపై వచ్చి వివరణ ఇచ్చే వరకు అక్కడి నుండి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



విద్యార్థులు ఈత కొట్టేందుకు పొలం వద్దకు వెళ్తున్నారని రైతు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని ఆరోపించారు. కలెక్టర్ దృష్టిలో విషయం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదని, వెంటనే కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నారని, పేద బడుగు బలహీన వర్గాల



విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో ఉన్నాయని విమర్శించారు. గురుకులాల్లో ఆహార సమస్యలు, ఫుడ్ పాయిజన్, పాముకాట్లు వంటి ఘటనలతో అనేక మంది విద్యార్థులు మరణించారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఆకాష్ కుటుంబానికి రూ. 2 కోట్ల పరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన చిలుకూరి సుధా బాలు కి అభినందనలు తెలియజేసిన బీసీ జేఏసీ నాయకులు

**- జనరల్ స్థానంలో బిసిని చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు ఇది బీసీల విజయం.**

**- జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 16:**
జనరల్ స్థానమైన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈరోజు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుకూరి సుధా బాలు గారిని మున్సిపల్ కార్యాలయంలో కలిసి బీసీ జేఏసీ నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా లింగమ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్న మాటకు కట్టుబడి మిర్యాలగూడ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ అయిన దానిని బీసీలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఎంపీ రఘువీరా రెడ్డి గారికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇది బీసీల విజయమని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మేకల శ్రీనివాస్ ధోనెటి శేఖర్ ఎస్పీ నాయుడు రాంబాబు యాదవ్ కొత్త వెంకట్ దుర్గయ్య శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మిత్రుడి, క్లాసుమేట్ తల్లీ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన చిలువేరు సమ్మయ్య గౌడ్





**కేసముద్రం వెలుతురు ఫిబ్రవరి 16:**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన ూవీజ కేసముద్రం లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న అంబాల భాస్కర్, =వీూ మురళీ,చిన్ననాటి మిత్రుడు, క్లాసుమేట్ ౹ాజ అంబాల కిరణ్ గౌడ్ లితల్లీ అంబాల యాక లక్ష్మి మరణించగా చిన్ననాటి మిత్రులు, క్లాసుమేట్ సమ్మిగౌడ్ చిలువేరు, చాగంటి రాములు, కట్టన్న, పులిగిల్ల కిరణ్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు... అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు చిలువేరు సమ్మయ్య గౌడ్ అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట జగన్ గౌడ్, కన్నయ్య మునికుంట్ల, కోతి వెంకటేశ్వర్లు, కన్న యాకయ్య, మునికుంట్ల ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ జయరాజుకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాళులు



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 16:**
నార్కెట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన పాస్టర్ జయరాజు గారు అనారోగ్యంతో మరణించగా, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వారి మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య వార్డు సభ్యులు మెడబోయిన రాంబాబు నడింపల్లి నరేష్ మరియు మట్టిపెల్లి రాజు జెట్టి వెంకన్న పగిల్ల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి యావత్ బీసీ సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

**- బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 16:**
మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి యావత్ బీసీ సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి మున్సిపల్ ఎన్నికల్లో 31 మంది బీసీ కౌన్సిలర్లు గెలిచినందుకు ఖచ్చితంగా ఎవరి వాటా వారికి దక్కాలని ఏమ్మెల్యే దీూ= మా పక్షాన నిలబడ్డందుకు ధన్యవాదాలు

## ఆశీర్వదించారు అభివృద్ధికి కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 16:**
చిట్యాల మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పందిరి గీతరమేశ్ కి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు కి మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం చైర్మన్ సుజాత డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచారని తెలిపారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పేర్కొంటూ,




రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఆయన, ఇండ్లు లేని పేదలకు ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బతుకమ్మ కుంట అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల వరకు రాజకీయం జరిగిందని, ఇకపై అభివృద్ధే ధ్యేయమని పేర్కొంటూ, ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి పథంలో చిట్యాల మున్సిపాలిటీ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## మోత్కూర్ మున్సిపాలిటీ పదవ వార్డ్ నూతన కౌన్సిలర్ ను అభినంధించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్.



**మోత్కూర్, ఫిబ్రవరి16,(వెలుతురు న్యూస్):**
ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మోత్కూర్ మున్సిపాలిటీ 10 వ వార్డ్ కౌన్సిలర్ నల్ల మధును మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ లు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. వీరితో పాటు బి. ఆర్. ఎస్. రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి, యుగంధర్, లక్ష్మీనర్సింహా రెడ్డి మరియు స్థానిక నాయకులు వర్రె రాములు, యశ్వంత్ చారీ,హన్మంతు, పరశురాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేశ్వర మందిరంలో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం ఆలయ అర్చకులు వేణు భట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ దంపతులు ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు సమర్పించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో వేద బ్రాహ్మణులచే మహాన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని గడ్డం సరిత, గోపాల్ దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా ఓం నమః శివాయ నినాదాలతో మార్మోగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పండాల్ ప్రభు, దండి విట్టల్, ప్రణాళిక సంఘం సభ్యులు సోమచంద్రశేఖర్, సభ్యులు గద్దె వెంకటేశం, అప్పం శ్రీకాంత్, అప్పం రమేష్, యెన్నం ప్రకాష్, యెన్నం రఘు, ఆలయ మేనేజర్ నీలిరాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిశాయి.

# మోత్కూర్ మున్సిపల్ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

**- 5వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ చేరికతో 9కి చేరిన కాంగ్రెస్ బలం**

**మోత్కూర్, ఫిబ్రవరి 16,(వెలుతురు న్యూస్):**
మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం కోసం పాత గ్రామ పంచాయతీ భవనంలో ఎన్నికల అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ అయిన జి. సురేష్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం తో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. మొదట బీఆర్ఎస్ కౌన్సిలర్లు 10.30 గంటలకు సమావేశానికి హాజరవగా , క్యాంప్ లో ఉన్నటువంటి కాంగ్రెస్ కౌన్సిలర్లు మరియు ఇండిపెండెంట్ గా గెలిచి కాంగ్రెస్ లో చేరిన 5వ వార్డు కౌన్సిలర్ ఉదయం 10.40కి వచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి వెంట రాగా సమావేశం లోపలికి రావడానికి అనుమతి లేకపోవడంతో ఆయన వెళ్లిపోయారు. సమావేశం హాల్ లో కాంగ్రెస్ కౌన్సిలర్లకు కుడి వైపున,




బీఆర్ఎస్, స్వతంత్ర కౌన్సిలర్ కు ఎడమ వైపున తెలుగు అక్షరమాల ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేశారు. స్పెషల్ ఆఫీసర్ సురేష్ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఉదయం 11 గంటలకు మొదట కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలుగు అక్షరమాల ప్రకారం కౌన్సిలర్లతో 11వ వార్డు కారుపోతుల వెంకన్న, 2వ వార్డు కుర్మిళ్ల ప్రమీల, 4వ వార్డు కొండ శోభ, 6వ వార్డు గడ్డం స్వప్న, 7వ వార్డు గనగాని శైలజ, 10వ వార్డు నల్ల మధు, 8వ వార్డు పన్నాల శ్రీవిద్య, 1వ వార్డు పల్లెర్ల వెంకన్న, 9వ వార్డు బీసు శ్రీకాంత్, 12వ వార్డు మెంట రమణ, 5వ వార్డు మొగుళ్ల అనురాధ, 3వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామితో ప్రమాణ స్వీకారం చేయించారు.

## జర్నలిస్టుల హక్కులను కాపాడడానికే యూనియన్ నిర్మాణం

**- టీజేయు జిల్లా అధ్యక్షులు, మహమ్మద్ షానూర్ బాబా**

**- అక్రిడిటేషన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పిల్లలకు స్కూల్ ఫీజులు అందేలా కృషి**

**- మోత్కూర్ మండల నూతన అధ్యక్షులుగా చింతల నర్సయ్య ఎన్నిక**

**మోత్కూర్ ఫిబ్రవరి 16 (వెలుతురు న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన మండల కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా. హెల్త్ కార్డులు అందేలా. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల విషయంలో ప్రత్యేక రాయితీలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. నిర్వహించిన ఎన్నికల్లో నూతన మండల అధ్యక్షులుగా చింతల



నర్సయ్య ను, ప్రధాన కార్యదర్శిగా పబ్బు ప్రవీణ్‌ను, ఉపాధ్యక్షులు గా శ్రీరంగం నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, గుండాల మండల అధ్యక్షులు సూరారం నరేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, కార్యవర్గ సభ్యులు నాయిని ఉపేందర్, బంగారు రోజు సోమన్న, ముక్కెర్ల బిక్షం యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## క్యాతనపల్లి కౌన్సిలర్ల క్యాంపు పై కాంగ్రెస్ నేతల దాడి

**భద్రాచలం వెలుతురు ఫిబ్రవరి 16:**
భద్రాచలంలోని నందిని హోటల్లో క్యాంపులో ఉన్న మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్ల క్యాంపు శిబిరానికి పోలీసులు వచ్చారు. వారితో పాటు కాంగ్రెస్ నేతలు రావడంతో వివాదం మొదలయింది. దాంతో అప్రమత్తమయిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కౌన్సిలర్లను క్యాతనపల్లిలోని తన నివాసానికి తరలించారు.

# జనరల్ వార్తలు

## జహీరాబాద్ లో మాజీ మంత్రిని కలిసిన కోహిర్ మునిసిపల్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో కోహిర్ మునిసిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఎం. అశోక్, వైస్ చైర్మన్ అబ్దుల్ జావీద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం వారు ఆశీర్వాదాలు, మార్గదర్శకత్వం కోరుతూ ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ. చంద్రశేఖర్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కోహిర్ పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శంషేర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, కోహిర్ మునిసిపల్ కౌన్సిలర్లు జగదీశ్, శ్రీకాంత్, ఆమేనా, శిరీష రాణి, రాజేశ్వరి, ఎం.ఏ. వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తమార్కండేయ ఆలయ వార్షికోత్సవ పాంప్లెంట్ ఆవిష్కరణ





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 :**
నారాయణఖేడ్ పట్టణ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయం మొదటి వార్షికోత్సవ పాంప్లెంట్ ఆలయ కమిటీ సభ్యులు, బాధ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం నిర్వహించనున్న ఆలయ వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చంద్రమౌళీశ్వర బ్రహ్మసూత్ర లింగాన్ని దర్శించుకోవాలని చెప్పారు. కార్యక్రమాలను వేద పండితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ,వారి శిష్య బృందం ఆధ్వర్యంలో గణపతి హోమం, ప్రత్యేక అభిషేకం, శివపార్వతుల కళ్యాణం,సాయంత్రం నాలుగు గంటలకు దత్తాత్రేయ టెంపుల్ నుండి శ్రీ భక్త మార్కండేయ ఆలయం వరకు ఊరేగింపు,మహిళల కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మాధవానంద సరస్వతి స్వామీజీ, వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్,సంగ్రామ్ మహారాజ్, కరణ్ గజేంద్ర భారతి మహారాజుల దివ్య ప్రవచనాలు ఉంటాయన్నారు.భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.

## వైభవోపేతంగ కాశీనాథ్ ఆలయ బ్రహ్మోత్సవాలు



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని చారిత్రాత్మకమైన కాశీనాథ్ బ్రహ్మోత్సవాలు రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు శేష వాహన సేవ,రెండవ రోజు నంది వాహన సేవలో పార్వతీ పరమేశ్వరుడి విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు జరగడంతో పట్టణవాసులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణము, లింగోద్భవ కార్యక్రమాలతో కాశీనాథ్ మందిరం శివనామ స్మరణతో మార్మోగింది, వేద పండితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ శిష్య బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. కాగా ఈ కార్యక్రమాల్ని ఆలయ కమిటీ బాధ్యులు,సభ్యులు, భక్తులు,గురుస్వాముల,శివ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి పూజా కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతితో పాటు,పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపాలిటీలో కోరమ్ లేమితో చైర్మన్ ఎన్నిక వాయిదా

**- హంగ్ నేపథ్యంలో ఇరు వర్గాల వ్యూహాలు...**
**- రేపటికి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక...**





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కోరమ్ లేక వాయిదా పడటం పట్టణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కోసం సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే కొణింటి మాణిక్ రావుతో కలిసి హాజరయ్యారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరవడంతో సరిపడా కోరమ్ లేకపోవడంతో ఎన్నికలను అధికారులు వాయిదా వేయాల్సి వచ్చింది.
మున్సిపాలిటీలో మొత్తం 37 వార్డులు ఉండగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 14, బీజేపీ 3, ఎంఐఎం 2, స్వతంత్రులు 3 స్థానాలు గెలుచుకున్నారు. చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలంటే 20 ఓట్లు అవసరం కావడంతో హంగ్ పరిస్థితి నెలకొంది. ఏ పార్టీకి కూడా స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో రాజకీయ సమీకరణాలు రోజురోజుకూ మారుతున్నాయి.
ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఎమ్మెల్యే మాణిక్ రావు ఎక్స్ అఫీషియో ఓటుతో కలిపి 19 మంది సభ్యుల మద్దతు తమకు ఉందని ప్రకటించాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి ఎంఐఎం ఇద్దరు సభ్యులు, ఇద్దరు స్వతంత్రులు, ఒక ఎక్స్ అఫీషియో సభ్యుడి మద్దతుతో మొత్తం 19 మంది ఉన్నట్లు సమాచారం. ఒక స్వతంత్ర కౌన్సిలర్ తటస్థంగా ఉండటంతో ఇరు వర్గాలకు మ్యాజిక్ ఫిగర్ 20 చేరేందుకు ఒక్క ఓటు కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదరకపోవడమే సమావేశానికి హాజరు కాలేకపోవడానికి ప్రధాన కారణమని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. చైర్మన్ పీఠం కోసం నలుగురు కౌన్సిలర్లు ఆసక్తి చూపుతుండటంతో అంతర్గత పోటీ పెరిగిందని సమాచారం. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని ఎమ్మెల్యే మాణిక్ రావు ధీమా వ్యక్తం చేయడం గమనార్హం. స్వతంత్ర కౌన్సిలర్ మద్దతు ఎటువైపు ఉంటుందన్నది ఇప్పుడు కీలక అంశంగా మారింది. ఈ మేరకు అధికృత అధికారి మరియు రెవెన్యూ డివిజన్ అధికారి జహీరాబాద్ ప్రకటన విడుదల చేస్తూ, కోరమ్ లేనందున వాయిదా పడిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను మంగళవారం తిరిగి నిర్వహించనున్నట్లు తెలిపారు. రేపటి సమావేశంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్న దానిపై పట్టణ ప్రజలు, రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

## కోహిర్ మున్సిపాలిటీ తొలి ఎన్నికల్లోనే కాంగ్రెస్ జయభేరి

**- తొలి చైర్మన్‌గా ఎం అశోక్, వైస్ చైర్మన్‌గా మొహమ్మద్ అబ్దుల్ హన్నాన్ జావెద్ ఎన్నిక**





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 16:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని చాటుకుంది. కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీలో తొలిసారిగా నిర్వహించిన ఈ ఎన్నికలు స్థానికంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి మొత్తం 16 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. వీరిలో 8 మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కాగా, ఒక ఎంఐఎం సభ్యుడు, ఒక స్వతంత్ర కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లభించింది. చైర్మన్ పదవికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎం అశోక్‌ను సభ్యులు ఎన్నుకోగా, వైస్ చైర్మన్‌గా మొహమ్మద్ అబ్దుల్ హన్నాన్ జావెద్ ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం అధికారులు నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. సభా ప్రాంగణంలో అభినందనలు వెల్లువెత్తాయి. కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీలో తొలి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎన్నికల ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ, నినాదాలు చేస్తూ విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ఎం అశోక్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ హన్నాన్ జావెద్ మాట్లాడుతూ పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో నెలకొన్న సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తామని హామీచ్చారు. మొత్తానికి, కోహిర్ మున్సిపాలిటీలో తొలి ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలను దక్కించుకోవడం రాజకీయంగా కీలక పరిణామంగా భావిస్తున్నారు.

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు మరియు చైర్ పర్సన్ గా నగేష్ కుమార్ శేట్కర్ వైస్ చైర్ పర్సన్ గా దారం శంకర్ ప్రమాణ స్వీకారం ప్రియతమ నేత నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సమక్షంలో సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం




ఉంచి ఇంత పెద్ద ఎత్తున మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకు నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే గారు అన్నారు.అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరి విజయం సాధించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గజమాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితో పాటు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 16:**
మండలం బోగారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ రేవతి దంపతుల చిన్న కుమార్తె మేడి అవంతిక జన్మదిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ చిన్నారిని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉప సర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, కునూరు మహేష్ గౌడ్, మేడి కృష్ణ, మేడి మచ్చ గిరి, మేడి ముఖేష్, చింతల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్






**పటాన్చెరు వెలుతురు ఫిబ్రవరి 16:**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ శివాలయాలలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ హాజరైన సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, దేవానంద్, బోయిని బాలరాజు, ఇంద్రేశం జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**- దర్శించుకున్న కాట దంపతులు**



**బీరంగూడ వెలుతురు ఫిబ్రవరి 16:**
బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ఆ పరమేశ్వరునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధతకు, అచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో, జాగారాలతో శివరాత్రి



పండుగను హిందువులు జరుపుకుంటారని, సృష్టి లయకారునిగా శివున్ని భక్తి ప్రపత్తులతో కొలుచుకుంటారని తెలంగాణ ప్రజలకు, పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు ఆ మహాశివుడు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఆ పరమేశ్వరుడిని వేడుకున్నానన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా (ప్రాచీన శివాలయం) లో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

**- స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణమునకు 20,000/- రూపాయలు విరాళంగా సమర్పించిన చలమల్ల కృష్ణారెడ్డి**

**నారాయణపురం వెలుతురు ఫిబ్రవరి 16:**



నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా (ప్రాచీన శివాలయం) లో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణమునకు 20,000/- రూపాయలు విరాళంగా సమర్పించడం జరిగింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**- మున్సిపాలిటీ ల కొత్త పాలకవర్గాలకు రాజగోపాల్ రెడ్డి సూచన**





**చండూరు వెలుతురు ఫిబ్రవరి 16:**
నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ లో నూతంగా ఎన్నికైన చైర్మెన్, వైస్ చైర్మెన్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం,ఆత్మీయ సన్మాన సమావేశంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లను సన్మానించిన గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు,అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి. నమ్మకం తో గెలిపించిన ప్రజలకు అండగా ఉండాలి. అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకపడింది. అధికారం లో ఉన్నాం మునుగోడు అభివృద్ధి కి ప్రభుత్వం సహకరించాలి. హైద్రాబాద్ తరహాలో అన్ని రంగాలలో చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి. గతం లో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన చైర్మెన్,కౌన్సిలర్లు పార్టీలు మారి ప్రజలను మోసం చేశారు. గతంలో గెలిచినవారు పార్టీలు మారి మోసం చేశారు ఇప్పుడు గెలిచిన వారు ఎవరు పార్టీలు మారకుండా ఆత్మవిశ్వాసం తో పని చేయాలి.

## నారాయణపేట చైర్‌పర్సన్‌గా శ్వేతాయాదవ్



**నారాయణపేట,ఫిబ్రవరి16 వెలుతురు:**
మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. అత్త చేతిలో కోడలు ఓడిపోయిన సంఘటన నారాయణపేట మున్సిపాలిటీలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఎంపీ డీకే అరుణ 4వ వార్డు కౌన్సిలర్ శ్వేత యాదవ్ (బీజేపీ) కు మద్దతు తెలిపింది. దీంతో మెజారిటీ సభ్యులు కూడా మద్దతు శ్వేత యాదవ్‌కు సపోర్ట్ చేయడంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి (డీకే అరుణ కోడలు) మద్దతు తెలిపిన 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్వేత గౌడ్‌కు సరిపడా సభ్యుల బలం లేకపోవడంతో ఓటమి పాలయింది. దీంతో అత్త డీకే అరుణ చేతిలో కోడలు పర్ణిక రెడ్డి ఓడినట్లు అయ్యింది.

## రెండు మున్సిపల్ మేయర్ల ఎన్నిక వాయిదా

**- నేడు నిర్వహిస్తామని ప్రకటించిన అధికారులు**

**సంగారెడ్డి,ఫిబ్రవరి16( వెలుతురు):**
జహీరాబాద్, ఇంద్రేశం ఎన్నిక వాయిదా పడ్డాయి. ఇవాళ జరగాల్సిన ఎన్నికలకు అవసరమైన సంఖ్యలో కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో అధికారులు ఎన్నికలను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ రెండు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీ బీజేపీ సహకారం తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతుతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు గులాబీ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు జహీరాబాద్‌లో స్వతంత్రులను తమ వైపు తిప్పుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ కూడా చర్యలు చేపడుతోంది. ఈ పరిణామాలతో రెండు మున్సిపాలిటీల్లో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో ఏ పార్టీకి పీఠం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## 105 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**- 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక వాయిదా**

**- 84 కాంగ్రెస్ ,17 బీఆర్ఎస్, 1 బిజెపి**




**హైదరాబాద్,ఫిబ్రవరి16( వెలుతురు):**
తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది. ఒక స్థానంలో భాజపా విజయం సాధించింది. మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు చైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 116 మున్సిపాలిటీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాల సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజార్టీ కనబరచగా.. 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా, వివిధ పార్టీల మధ్య పొత్తులు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో కొన్ని మున్సిపాలిటీల్లో చైర్ పర్సన్లు ఎన్నికయ్యారు.

# షాపులో లేని యూరియా యాపులో ఎలా దొరుకుతుంది

**- మండలంలో సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 16:**
రైతులకు యూరియా మొబైల్ యాప్ లో కాకుండా ఎరువుల షాపులో అందుబాటులో ఉంచి యూరియా కొరత నివారించి రైతుల సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండలంలో యూరియా కొరత ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అనాలోచిత విధానాలతో యూరియాను యాప్ లో అందుబాటులో ఉంచడంతో అనేకమంది గ్రామీణ రైతులకు సాంకేతికత మీద అవగాహన లేకపోవడంతో యూరియా అందడం లేదనిఎరువుల షాపుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. షాపు డీలర్లు వచ్చిన యూరియాను వెంటనే తమకు తెలిసిన వారికి మాత్రమే అందించడంతో సాధారణ రైతులకు అందడం లేదని అన్నారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన యాపు మూలంగా కౌలు రైతులు, ప్రభుత్వ భూమిలో సాగు చేసుకునే పేద రైతులకు యూరియా అందే అవకాశం లేదని అన్నారు. ఇప్పటికే పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడికి పంటలు ఎల్లక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని. రామన్నపేట మండలంలో యూరియా కొరత నివారణ కోసం వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందులహనుమంతు,కల్లూరి నాగేష్, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, వేముల సైదులు,తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నాగేష్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మా నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా మునుగోడులో ఆచరణ

**- బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ విధానానికి మునుగోడు లో ఫలితం**

**- చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల చైర్మన్ వైస్ చైర్మన్ లను బీసీలకు పట్టం**

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**




**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 16:**
మునుగోడు నియోజకవర్గం లోని చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లను బీసీలకు కేటాయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి.. చండూరు చైర్మన్ గా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్గా రజక సామాజిక వర్గానికి చెందిన భూతరాజు దశరథను నియమించారు... చౌటుప్ప ల్ మున్సిపాలిటీ చైర్మన్ గా మోగుదాల పావని రమేష్ గౌడ్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ (పద్మశాలి) లను గౌరవ కౌన్సిల్ సభ్యుల సహకారంతో నియమించారు అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేసే విధంగా దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న దాన్ని తాను మునుగోడు నియోజకవర్గంలో చేసి చూపించామన్నారు. ఎక్కువగా గౌడ్, పద్మశాలి కులస్తులు ఉండడంతో కౌన్సిలర్ల మెజార్టీ మేరకు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా యువకులకు అప్పగించానని దీనిలో రెడ్డి సామాజిక వర్గం తప్పుగా అర్థం చేసుకోవద్దని తెలిపారు. నన్ను నమ్ముకొని పార్టీలోకి వచ్చిన వ్యక్తి బత్తుల వాణి విప్లవ్ వారు కూడా చైర్మన్ పదవికి అర్హులు మోగుదాల రమేష్ గత 20 సంవత్సరాలుగా నా వెంటే ఉండి కొన్నిసార్లు టికెట్ కోల్పోయిన కానీ పార్టీ కోసం పని చేశాడు కావున చైర్మన్ గా ప్రకటించాను విప్లవ్ యువకుడు భవిష్యత్తులో అవకాశాలుంటాయి కావున వారికి కూడా ఎల్లప్పుడూ నా సపోర్ట్ ఉంటుందని తెలిపిన ఎమ్మెల్యే చౌటుప్పల్ మున్సిపాలిటీ హైదరాబాద్ కు అతి తక్కువ దూరంలో ఉండడంతో, పర్సనల్ ఎక్కువగా ఉండడంతో రానున్న రోజుల్లో జనాభా పెరుగుతుంది కావున దానికి తగిన మౌనిక వసతులు అందజేస్తామని తెలిపారు..... 17 వార్డు ఏకగ్రీవం జరిగింది దీనిలో గంగరాములు ఎక్కడ డబ్బుల ప్రస్తావని రాలేదు నా మాట గౌరవం పై కో ఆప్షన్ ఇస్తా అంటే అతను నామినేషన్ విత్ డ్రా చేసుకున్నాడు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఖండించారు..

# రాష్ట్రవ్యాప్తంగా నేడు కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- తెలంగాణ భవన్‌లో 72 కిలోల కేక్ కట్ చేస్తాం**

**- బిఆర్ఎస్ నేత సాయికిరణ్ వెల్లడి**



**హైదరాబాద్,ఫిబ్రవరి16( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే రోజు కేసీఆర్ పుట్టిన రోజు అని బీఆర్ఎస్ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. ఆయన గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని ధించిన నాయకుడని కొనియాడారు. తెలంగాణభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెచ్చిన తెలంగాణను పదేండ్లలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్ళిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్‌ను గౌరవవిస్తారని, రేపు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టినరోజు ఘనంగా జరుపుతున్నామని తలసాని సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీష్ రావుతోపాటుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర సీనియర్ నేతలు అందరూ పాల్గొంటారని చెప్పారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా 72 కిలోల కేక్ కటింగ్ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రావణ కాష్టంగా మారిందని సాయికిరణ్ అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ఏ ముఖ్యమంత్రి కూడా ప్రచారం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీకి 42 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆయన జీవిత కాలంలో మళ్ళీ ముఖ్యమంత్రి కాలేదని అన్నారు. రౌడీయిజం ఎన్నో ఏండ్లు సాగదని వ్యాఖ్యానించారు. పదేండ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలా తాము కూడా వ్యవహరిస్తే ఆ పార్టీ ఉండేదే కాదన్నారు. కేసీఆర్‌ను తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన ఆయన పవర్ తగ్గదని, ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారని అన్నారు. గాంధేయ మార్గంలో ఉద్యమం ఎలా చెయ్యాలో కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. ఉద్యమాలు తమకు కొత్తకాదని, తమ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటామని అన్నారు. తెలంగాణ భవన్‌లో డప్పు వాయిద్యాలతో కోలాహలంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుగుతాయని తలసాని సాయికిరణ్ చెప్పారు. బీఆర్ఎస్ శ్రేణులు గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థానికంగా తమ కార్యక్రమాలు ముగించుకొని తెలంగాణ భవన్‌కు రావాలని కోరారు.

# జనగామ మున్సిపల్ ఎన్నికలో హైడ్రామా

**- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పోటాపోటీ నినాదాలు**

**- హంగ్ ఏర్పడడంతో దక్కించుకునేందుకు ఎత్తులు**

**- కౌన్సిలర్ ఫాతిమా కిడ్నాప్ అంటూ ప్రచారం**

**- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా**



**జనగామ,ఫిబ్రవరి16( వెలుతురు):**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మున్సిపల్ పీఠాలను దక్కించుకునే క్రమంలో రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా జనగామ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఆందోళనలు, కౌన్సిల్ హాల్‌లో సభ్యుల మధ్య నెలకొన్న గందరగోళం వల్ల సభ నియంత్రణలో లేదని, అందుకే ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఆర్డీఓ ప్రకటించారు. జనగామ మున్సిపాలిటీలోని 30 వార్డులకు గానూ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'హంగ్' ఏర్పడింది. బీఆర్ఎస్ అత్యధిక సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, అధికారం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా పీఠం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో, స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు కింగ్ మేకర్లుగా మారారు. ఈ నేపథ్యంలోనే కౌన్సిలర్ల మద్దతు కూడగట్టే క్రమంలో తీవ్రస్థాయిలో రాజకీయ ఎత్తుగడలు మొదలయ్యాయి. ఎన్నికకు ముందు జనగామలో కిడ్నాప్ కథనాలు కలకలం రేపాయి. తమ కౌన్సిలర్లను ప్రత్యర్థి పార్టీలు కిడ్నాప్ చేశాయని ఒక వర్గం ఆరోపించగా, పోలీసుల ఒత్తిడితో అక్రమంగా కేసులు పెడుతున్నారని మరో వర్గం నిరసన వ్యక్తం చేసింది. మున్సిపల్ కార్యాలయం వెలుపల వివిధ పార్టీల కార్యకర్తలు భారీగా గుమిగూడి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఆ ప్రాంతమంతా రణరంగాన్ని తలపించింది. ఎన్నిక వాయిదా పడటంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. తాము విజయం సాధిస్తామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎన్నికను పోస్ట్‌పోన్ చేయించిందని మండిపడ్డారు. అధికారుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధమని, కలెక్టర్ , పోలీస్ విభాగం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. ఎప్పుడు ఎన్నిక నిర్వహించినా గెలిచేది తామేనని ధీమా వ్యక్తం చేశారు. జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ హైడ్రామా నెలకొంది. 28వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ హఫీజ్ ఫాతిమాను మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆమె కిడ్నాప్ అయ్యిందని, వారి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆమెను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారు. విచారణ చేయాలంటూ ఫాతిమాను పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు యత్నించారు. అయితే పోలీసులను జనగామ ఎమ్మెల్యే పల్లా అడ్డుకున్నారు. ఈ క్రమంలో డీసీపీతో వాగ్వాదానికి దిగారు. కాగా, తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని ఫాతిమా స్పష్టం చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచానని.. ఆ పార్టీకే మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయం లోపలికి వెళ్లిపోయారు. కాగా, జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఆపాలంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ హాఫిజ్ ఫాతిమా హాజరైనా మిస్సింగ్ కేసు నమోదైందంటూ చామల వితండవాదం చేశారు. కోరం సభ్యులు అందరూ హాజరైనందుకు ఎన్నిక ఆపడం కుదరదంటూ అధికారులు చామలకు తేల్చిచెప్పారు. నిబంధనల ప్రకారం కోరం మొత్తం హాజరైన నేపథ్యంలో చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయలేమంటూ ప్రొసీడింగ్ అధికారులు తేల్చిచెప్పారు

## కోరం ఉన్నా ఎన్నిక వాయిదా దుర్మార్గం

**- తొర్రూరు రాజకయాంపై మండిపడ్డ ఎర్రబెల్లి**

**మహబూబాబాద్,ఫిబ్రవరి16( వెలుతురు):**
తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన విమర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పరిస్థితులు సజావుగా ఉన్నప్పటికీ ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. విషయంపై జిల్లా కలెక్టర్‌ను సంప్రదించేందుకు ఫోన్ చేసినా స్పందించలేదని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా నేపథ్యంలో జిల్లా రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు

- డాలర్‌తో వాణిజ్యం కొనసాగితే తగ్గనున్న పసిడి
- అంతర్జాతీయ నిపుణుల వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16( వెలుతురు):**
అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థితి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యఆరాన్ని పునరుద్దరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు. ఇప్పుడు 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్షన్నర పైగా ఉండగా, ఇది రూ.లక్ష లోపునకు రావచ్చని.. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్ల వద్ద కదలాడుతుండగా, 3,000 డాలర్లకు దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు. రష్యా కనుక అమెరికా డాలర్లలో వాణిజ్యాన్ని పునఃప్రారంభించినప్పుడే, ఇది జరుగుతుందని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా దేశంలో గతేడాది బంగారం, వెండి ధరలు శరవేగంగా దూసుకెళ్లాయి. ఏడాది వ్యవధిలోనే బంగారం ధర 70 శాతానికి పైగా పెరిగి, గత నెలలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1.80 లక్షలకు మించి గరిష్ఠస్థాయిని తాకినా, ప్రస్తుతం రూ.1.59 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయంగానూ ఔన్సు బంగారం ధర 5600 డాలర్లపైకి వెళ్లినా, మళ్లీ ఇప్పుడు 5000 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించాక, అంతర్జాతీయ అనిశ్చితులు పెరగడంతో, సురక్షితమని భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటమే ధరల వృద్ధికి కారణం. ఆ రెండు దేశాల మధ్య శాంతి చేకూర్చాలని, వచ్చే జూన్ కల్లా యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నారు. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఆయన సంప్రదింపులు జరిపారు. రష్యా చమురు కొనకుండా, భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించడంతో, రష్యా కూడా దారికి వస్తున్న సూచనలున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు, అమెరికా డాలర్లలో వాణిజ్యం నిర్వహించేందుకు రష్యా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తా ఏజెన్సీ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీలు తేవాలన్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సన్నాహాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బే. రష్యా కనుక అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లను డాలర్లలో నిర్వహిస్తే, అమెరికా కరెన్సీకి ఊపొస్తుంది. పసిడిపై పెట్టుబడులు మళ్లీ డాలర్‌కు చేరతాయి. అప్పుడు కేంద్రబ్యాంకులూ బంగారం కొనడం ఆపేస్తాయి. అంతర్జాతీయ పసిడి నిల్వల్లో 20? బ్రిక్స్ దేశాల వద్దే ఉన్నాయని అంచనా. బ్రిక్స్ దేశాలతో అనుబంధం ఉన్న దేశాల నుంచే, అంతర్జాతీయ పసిడి ఉత్పత్తిలో 50? వాటా ఉంది. ఇప్పుడీ దేశాలన్నీ బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నా, అతి తక్కువగా మాత్రమే విక్రయిస్తున్నాయి. ధరలు పెరిగేందుకు ఇదీ కారణమైంది. ఇప్పుడు మళ్లీ డాలర్‌కు మద్దతు పెరిగితే, అమెరికా బాండ్లకు గిరాకీ వస్తుంది. అందువల్ల బంగారంపై పెట్టుబడులు ఉపసంహరించడం ప్రారంభిస్తే ఔన్సు ధర 2027 ఆఖరుకు 3,000 డాలర్లకు దిగిరావ్చని సెబీ నమోదిత మార్కెట్ నిపుణులు అనుజ్ గుప్తా, అమిత్ గోయల్ వంటివారు పేర్కొంటున్నారు. ఇదే జరిగితే దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.90,000-1,00,000 వద్ద స్థిరపడొచ్చని అంచనా వేస్తున్నారు.

## నేడు ప్రధాని మోడీతో ఫ్రాన్స్ అధ్యక్షుడి భేటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి16( వెలుతురు):**
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మంగళవారం ప్రధాని మోడీతో భేటీ కానున్నారు. మాక్రాన్ భారత్ పర్యటన సందర్భంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపైనా, ప్రాంతీయ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై చర్చలు జరపనున్నారు. రేపు మోడీ, మాక్రాన్‌లు ముంబయిలో కలవనున్నట్లు అధికారిక ప్రకటన తెలిపింది. మధ్యాహ్నం 3.15 నిమిషాల నుంచి 5.15 నిమిషాల దాకా ముంయిలోని లోక్‌భవన్‌లో ఇద్దరు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు.

# చిరంజీవి భుజానికి సర్జరీ

- కోలకుంటున్నానంటూ పోస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి16( వెలుతురు):**
అగ్ర కథానాయకుడు చిరంజీవి భుజానికి సర్జరీ జరిగింది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా చిరు పోస్ట్ పెట్టారు. తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. చేతికి పట్టీ ఉండటం గమనించి పలువురు శ్రేయోభిలాషులు నా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. నా భుజానికి చిన్న కీ-హోల్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం నేను బాగానే కోలుకుంటున్నా. నా దినచర్య సజావుగా సాగుతోంది. ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ నితిన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. సర్జరీ విషయంలో తీసుకున్న జాగ్రత్తలు, ఆయన నైపుణ్యంతో ఆ ప్రక్రియ అంతా సజావుగా, సౌకర్యవంతంగా సాగింది. నా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమ, అభిమానం, అందిస్తున్న దీవెనలకు మనసు ఎంతో సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా చిరంజీవి వెల్లడించారు. ఇదిలావుంటే అల్లు శిరీష్ వివాహం సందర్భంగా మొదటి శుభలేఖను చిరంజీవికి అందించారు. అల్లు అరవింద్ దంపతులు, అల్లు శిరీష్ స్వయంగా చిరు ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలతో పాటు వివాహ ఆహ్వాన పత్రికను అందించి పెళ్లికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి చేతికి కట్టు ఉండటం గమనించి పలువురు అభిమానులు ఆందోళన చెందారు. ఆయనకు ఏమైందంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో చిరంజీవి స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ పోస్ట్ పెట్టారు.

## 18న మీడియా అకాడమీలో వివిధ రంగాలపై మీడియాకు శిక్షణ

**హైదరాబాద్, ఫిబ్రవరి16( వెలుతురు):**
భూ హక్కులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ రిపోర్టింగ్ పై ఒక్క రోజు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు తెలిపారు. నెల 18వ తేదీన ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భూ చట్టాలు- భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయం-అనుబంధ రంగాలలో ప్రభుత్వ స్కీములు, బ్యాంకు రుణాలు, పర్యావరణ భద్రత, చెరువులను కాపాడుకోవడం, జర్నలిస్టుల నైతిక నియమావళి, మీడియా-చట్టాలు, డిజిటల్ రిపోర్టింగ్, వ్యవసాయం, రైతు సమస్యలు, గ్రామీణ ప్రాంతాలు, రెవెన్యూ అంశాలపై జర్నలిస్టులకు అవగాహన కల్పించడంతోపాటు రిపోర్టింగ్ లో పర్యావరణ, సాంకేతిక అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిపుణులు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. మీడియా రంగం వేగంగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకుని, సమాజానికి నిష్పక్షపాత, బాధ్యతాయుతమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని కార్యదర్శి పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా జర్నలిస్టులు తమ వృత్తిపరమైన ప్రతిభను మరింత పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## న్యాయవాది జి. స్వప్న కుమారి హత్య కేసు

- డీజీపీని నివేదిక కోరిన హక్కుల కమిషన్



**హైదరాబాద్, ఫిబ్రవరి16( వెలుతురు):**
చేవెళ్ల పరిధిలో జరిగిన భూ వివాద ఘటనలో న్యాయవాది జి. స్వప్న కుమారి దారుణ హత్యను నివారించడంలో మొయినాబాద్ పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై, డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన న్యాయవాదులు దాఖలు చేసిన ఫిర్యాదు పరిగణనలోకి తీసుకుంది. మృతురాలు తన సోదరుడిని నిందితుడిగా పేర్కొంటూ తన ప్రాణాలకు ముప్పు ఉందని ముందుగా పోలీసులకు హెచ్చరించినప్పటికీ, పోలీసులు సకాలంలో నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, ఇది విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించాల్సిన విషయమని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) నుండి సమగ్ర నివేదిక కోరుతూ, కేసును తదుపరి పరిశీలన కోసం మార్చి6కు వాయిదా వేశారు.

# రైతులకు ప్రభుత్వం తీపి కబురు

- సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి16( వెలుతురు):**
ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ల్గ÷తుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిజామాబాద్ మేయర్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

- ఎంఐఎం మద్దతుకు తోడు ఎక్స్ అఫీషియోల బలం
- మేయర్‌గా ఎన్నికైన ఉమారాణి



**నిజామాబాద్,ఫిబ్రవరి16( వెలుతురు):**
నిజామాబాద్ నగర మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై ఏర్పడిన ఉత్కంఠ ఎట్టకేలకు సోమవారం వీడింది. నిజామాబాద్ మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆ నగర మేయర్‌గా ఉమారాణిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. నిజామాబాద్ నగరంలో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నగర ఓటరు బీజేపీకి 28, కాంగ్రెస్‌కు 17, ఎంఐఎంకు 14, బీఆర్ఎస్ పార్టీకు 1 కట్టబెట్టాడు. అయితే మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ.. మేయర్ పీఠం కోసం అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేపట్టింది. దాంతో ఎంఐఎంను తన దారికి తెచ్చుకొంది. దాంతో ఈ రెండు పార్టీలు కలిస్తే.. 31 సీట్లు వచ్చినట్లు అయింది. అలాగే ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లు కూడా కలిసి.. మరో రెండు ఓట్లు ఆ పార్టీకి వచ్చి చేరాయి. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఒక్క అభ్యర్థి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయాడు. దాంతో ఈ పీఠం సులువుగా కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. అదీకాక పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సొంత జిల్లా కావడంతో.. నిజామాబాద్ నగర మేయర్ పీఠాన్ని ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దాంతో ఆ పీఠం కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. బిజెపి మెజార్టీ సీట్లు సాధించిన ఫలితం దక్కలేదు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానిక ఎంపీ, బీజేపీ సీనియర్ నేత ధర్మపురి అర్వింద్ సోమవారం స్పందించారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది.

## అహోబిలంలో నేడు కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం



**నంద్యాల,ఫిబ్రవరి16( వెలుతురు):**
ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 17వ తేదీన మంగళవారం నాడు దర్శనాలు నిలిపివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు దర్శనాలు ఉండవని భక్తులు గమనించాలని కోరారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆలయ గర్భగుడిలో సుగంధ ద్రవ్యాలతో శుద్ధి కార్యక్రమం ఉంటుందని సీఏవో పేర్కొన్నారు.

# బిల్గేట్స్ పర్యటనతో ఎపికి పెరిగిన ప్రాధాన్యత

- బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడం ఆనందంగా ఉంది
- ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి16( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడు తుందని చెప్పుకొచ్చారు. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించబోతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడం, టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య సేవలను అందించడం వంటి అంశాల్లో భాగస్వామ్యం కీలకమని అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. టెక్నాలజీ ఆధారిత వ్యవసాయం, డ్రోన్ వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పంటల విశ్లేషణ వంటి విధానాలు రైతుల ఆదాయాన్ని పెంచడంలో సహాయపడతాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడంలో ఈ భాగస్వామ్యం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. బిల్‌గేట్స్ అమరావతి పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న టెక్నాలజీ ఆధారిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర, స్థిర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## జెఇఇ మెయిన్ ఫలితాల విడుదల

*వందశాతంతో సత్తా చాటిన ముగ్గరు తెలుగు విద్యార్థులు*

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి16( వెలుతురు):**
దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) పేపర్-1 ఫలితాలు వచ్చేశాయి. సోమవారం ఉదయం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఏపీ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒక విద్యార్థి 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.దేశంలో ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్ -1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. జనవరి 29న నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలను తర్వాత ప్రకటించనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,55,293మంది రిజిస్టర్ చేసుకోగా.. 13,04,653 మంది (96.26?) హాజరయ్యారు. ఈ ఫలితాల్లో మొత్తంగా 12మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి నరేంద్రబాబు గారి మహిత్, పసల మోహిత్, తెలంగాణ నుంచి వివాన్ శరద్ మహిశ్వరి ఉన్నారు. మరోవైపు, జేఈఈ మెయిన్ మలి విడత పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తుంటారు.

# ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న గేట్స్

**- మంత్రులు, అధికారుల ఘన స్వాగతం**



**అమరావతి, ఫిబ్రవరి16( వెలుతురు):**
గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తోపాటు ఆయన ప్రతినిధి బృందం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు పొగ మంచు కారణంగా దాదాపు 15 నిమిషాలపాటు.. బిల్స్ గేట్స్ ప్రతినిధుల బృందం ప్రయాణిస్తున్న విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఏటీసీ అనుమతి ఇవ్వడంతో గన్నవరం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అయింది. ఇక బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతోపాటు స్వాగతం పలికిన మంత్రులు, అధికారుల బృందం వెలగపూడిలోని సచివాలయానికి ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరారు. సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు వీరికి స్వాగతం పలకనున్నారు. అనంతరం బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతో వారంతా సమావేశం కానున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు విస్తరించే అంశంపై వీరంతా చర్చించనున్నారు. ఆ తర్వాత ఆర్టీజీఎస్ కేంద్రానికి చేరుకుని.. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని బిల్ గేట్స్ ప్రతినిధి బృందం పరిశీలించనుంది. రియల్ టైమ్ గవర్నెన్స్ విధి విధానాలు, ఫలితాలను ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించనున్నారు. అలాగే గేట్స్ బృందంతో సీఎం, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశం కానున్నారు. ఇందులో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై సీఎం ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సంజీవని తదితర ప్రాజెక్టులను బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరిస్తారు. బిల్ గేట్స్‌కు చెందిన గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్ట్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఉండవల్లి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో బిల్ గేట్స్ బృందం పర్యటించనుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపట్టే సాగు విధానాన్ని ఈ బృందం పరిశీలించనుంది. ఈ బృందం వెంట సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, అధికారులు ఉండనున్నారు.

# సెంట్రల్ వర్సిటీ ల్యాప్‌టాప్ చోరీ కేసు

**- ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**




**హైదరాబాద్, ఫిబ్రవరి16(వెలుతురు):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ల్యాప్‌టాప్‌ల చోరీ కేసును గచ్చిబౌలి పోలీసులు చేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. సీఆర్ రావు ఏఐఎమ్‌సీఎస్ విభాగం టార్గెగా చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. చోరీలో కూకట్‌పల్లికి చెందిన రేగుల చంద్రశేఖర్‌ని (30) ప్రధాన నిందితుడిగా గుర్తించారు. మిగిలిన ఇద్దరు సాయి చరణ్ (19), అశ్విన్ రావు (19)లను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ విద్యార్థులే. యూనివర్సిటీ భద్రతా వ్యవస్థ గురించి సరైన అవగాహనతో, అర్ధరాత్రి సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేసి.. నిందితులను గుర్తించి, అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు 60 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన 2 కార్లు, 3 సెల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఈ కేసులో నిందితులను రిమాండ్‌కు తరలించారు గచ్చిబౌలి పోలీసులు. యూనివర్సిటీ క్యాంపస్‌లో భద్రతా లోపాలపై కూడా దృష్టి సారించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.


# తెలంగాణలో కమలం పొత్తుల ప్లాన్

**- ఏపీ వ్యూహం తప్పదా**

**హైదరాబాద్, ఫిబ్రవరి16( వెలుతురు):**
దాదాపు గత ఆరేళ్ల నుంచి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవుతుంది అంటూ ఆ పార్టీ నాయకత్వం చెప్పే ప్రయత్నం చేస్తూనే ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ సీటు మాత్రమే గెలుచుకుని ఆ మరుసటి ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఏకంగా నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకుంది ఆ పార్టీ. 2023 ఎన్నికల్లో అసెంబ్లీలో పర్వాలేదు అనిపించిన బిజెపి ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా ఎనిమిది స్థానాలు గెలుచుకుంది. దీంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఊహించని దెబ్బ తగిలిందనే చెప్పాలి. ఇక ఆ తర్వాత నుంచి భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోతోంది.గత ఏడాది జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ.. కనీసం ప్రభావం చూపించలేదు. ఇక పంచాయతీ ఎన్నికల్లో కూడా పార్టీకి ప్రజలనుంచి మద్దతు కరువైంది. పార్టీ నాయకులు మాటలు చెప్పడమే మినహా బలోపేతం చేయలేకపోతున్నారనేది ఆ పార్టీ కేడర్ ఆవేదన. మున్సిపల్ ఎన్నికల్లో కూడా పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. కనీసం తమ ఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్నచోట కూడా పార్టీ మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకోలేకపోయింది. అయితే ఇప్పుడు.. బిజెపికి రాజకీయ పరిశీలకులు సూచనలు చేస్తున్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలంటే పొత్తు పెట్టుకుని ముందుకు వెళ్లడం మినహా ఆ పార్టీకి మరో మార్గం లేదని.. దీనిపై అధిష్టానం కసరత్తు చేయాలని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ఫార్ములాను తెలంగాణలో కూడా అమలు చేస్తేనే ఆ పార్టీ సత్తా చాటే అవకాశం ఉంటుందని.. స్థానిక సంస్థల్లో పట్టు లేనప్పుడు ఎంపీ స్థానాలు గెలిచిన పార్టీ బలోపేతం కావడం కష్టం అంటూ హెచ్చరిస్తున్నారు పరిశీలకులు. నాయకులు విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును వీలైనంత త్వరగా తమ వైపుకు తిప్పుకోకపోతే పార్టీ మరింతగా బలహీనపడే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పొత్తు పెట్టుకోకుండా బిజెపి ముందుకు వెళ్ళవద్దని.. కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయడం కరెక్ట్ కాదంటూ అభిప్రాయపడుతున్నారు. జనసేన పార్టీతో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే మంచి ఫలితాలు వచ్చేవని ఆ పార్టీ నాయకత్వానికి పలువురు సూచిస్తున్నారు.

# చంద్రబాబుతో బిల్‌గేట్స్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

**- శ్రీవారి విశిష్టతను వివరించిన చంద్రబాబు**
**- ఇంట్లోని నిలువెత్తు విగ్రహం చూపించిన బాబు**
**- వ్యవసాయ క్షేత్రం సదర్శించి పంటలపై ఆసక్తి**



**అమరావతి, ఫిబ్రవరి16( వెలుతురు):**
గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వంపై బిల్‌గేట్స్ ప్రశంసలు కురిపించారు. 'నైస్, గుడ్, గ్రేట్ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలంటూ గేట్స్ కొనియాడారు. గేట్స్‌పై ఉన్న గౌరవంతో మంత్రి నారా లోకేశ్‌తో సహా నలుగురు మంత్రులను సీఎం చంద్రబాబు గన్నవరం విమానాశ్రయానికి పంపించి స్వాగతం పలికారు. సచివాలయంలో మొదటి బ్లాకులో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబును చూడగానే కారు దిగుతూనే 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ'.. అంటూ ముఖ్యమంత్రిని పలకరించారు గేట్స్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సహా ఇతర క్యాబినెట్ మంత్రులను బిల్‌గేట్స్‌కు సీఎం చంద్రబాబు పరిచయం చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా తన ఛాంబర్‌లోకి వచ్చిన బిల్‌గేట్స్‌కు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించారు. శ్రీవారి ప్రాశస్త్యాన్ని, తిరుమల క్షేత్రం గొప్పదనాన్ని బిల్ గేట్స్‌కు వివరించారు సీఎం. గేట్స్ ఫౌండేషన్ బృందంతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం ఆర్టీజీ సెంటర్‌కు గేట్స్‌ను తీసుకెళ్లారు ముఖ్యమంత్రి. తర్వాత ఆ విభాగం పనితీరును వివరించారు. పాలనా వ్యవహారాలు, విపత్తుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విషయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించుకుంటున్నా మనే అంశాన్ని ఉదాహరణలతో సహా వివరించారు ముఖ్యమంత్రి. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ప్రోగ్రెస్‌ను ముఖ్యమంత్రి వివరించగా.. దట్స్ నైస్ అంటూ మెచ్చుకున్నారు బిల్ గేట్స్. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగంపై గ్రేట్ అంటూ గేట్స్ అభినందనలు తెలిపారు. డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడంపై బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందించగలిగితే.. పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని ప్రణాళికలను.. బ్లూ-గ్రీన్ కాన్సెప్ట్‌ను, అత్యాధునిక పద్ధతుల్లో ఫ్యూచర్ సిటీగా నిర్మిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. గ్రేట్‌వర్క్ అంటూ రాజధాని మాస్టర్ ఎ÷-లాన్‌ను మెచ్చుకున్నారాయన. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ప్రణాళికలతో రాజధాని నిర్మిస్తున్నామనే విషయాన్ని వివరించారు సీఎం. రాజధాని ప్రాంతంలో మొత్తంగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించే దిశగా.. ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు బిల్ గేట్స్‌కు చెప్పారు సీఎం. అనంతరం మంత్రులు, సెక్రటరీల సమావేశానికి గేట్స్‌ను తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు, లక్ష్యాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఉండవల్లిలోని వ్యవసయా క్షేత్రాన్ని పరివృలించారు. అక్కడ పండించిన పంటలను పరిశీలించి అభినందించారు.

# గులాబీకి ముల్లుగా మారిన కవిత...


**హైదరాబాద్, ఫిబ్రవరి16( వెలుతురు):**
తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఊహించని మలుపులు తిరుగుతోంది. భారత్ రాష్ట్ర సమితి ప్రస్తుతం పూర్వవైభవం పోరాడుతున్న తరుణంలో, ఆ పార్టీ ఇంటి పోరే పెద్ద శాపంగా మారేలా కనిపిస్తోంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టే దిశగా అడుగులు వేయడం గులాబీ బాటలో ముళ్ల కంచెగా మారుతోంది. పైకి బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మవిశ్వాసం ప్రకటిస్తున్నా, క్షేత్రస్థాయిలో కవిత చీల్చే ప్రతి ఓటు పార్టీ పునాదులను కదిలిస్తుందని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం అడుగులు వేయడం, గులాబీ దళానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, ఆ తర్వాత కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పునాదులను కదిలిస్తున్నాయి. నేరుగా పార్టీ ప్రకటించకపోయినా, మున్సిపల్ ఎన్నికల్లో కవిత తన మద్దతుదారుల ద్వారా 'సింహం' గుర్తుకు మద్దతు ఇచ్చి క్షేత్రస్థాయిలో తన బలాన్ని నిరూపించుకున్నారు. కొన్ని కీలక నియోజకవర్గాల్లో ఈ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులు సాధించిన ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపోటములను శాసించాయి. ఇది కేవలం యాదృచ్ఛికం కాదు, ఒక పక్కా వ్యూహంతో జరిగిన రాజకీయ దాడి అని విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చీల్చే ప్రతి ఓటూ నేరుగా బీఆర్ఎస్ ఖాతా నుంచే మైనస్ అవుతుండటం ఆ పార్టీ అగ్ర నాయకత్వాన్ని ఆందోళనలో పడేసింది.కవిత తన విమర్శనాస్త్రాలను కేవలం ప్రత్యర్థి పార్టీల వైపు కాకుండా సొంత సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావుల వైపు మళ్లించడం ఇక్కడ ఆసక్తి రేపుతోంది. క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను గాలికి వదిలేశారంటూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ కార్యకర్తల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. తండ్రి కేసీఆర్ పట్ల అపారమైన గౌరవం ప్రకటిస్తూనే, ప్రస్తుత పార్టీ నిర్వహణపై ఆమె నిప్పులు చెరుగుతున్నారు. దీనివల్ల పార్టీలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వం కవిత వైపు చూసే అవకాశం ఏర్పడింది. బీఆర్ఎస్‌లో తలెత్తిన శూన్యతను తన వైపు తిప్పుకోవడంలో ఆమె సఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం కవిత తన రాజకీయ ఎజెండాలో బీసీ సామాజిక వర్గాన్ని ప్రధాన అస్త్రంగా ఎంచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, వారికిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆమె చేస్తున్న ఆరోపణలు పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకుపై గట్టి దెబ్బ కొట్టేలా ఉన్నాయి. వచ్చే మూడు నెలల్లో కొత్త పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తానని స్పష్టం చేయడం, అంతర్జాతీయ స్థాయి రాజకీయ వ్యూహకర్తల సహకారం తీసుకుంటున్నారనే వార్తలు బీఆర్ఎస్‌కు ముందరి కాళ్ళ బంధంగా మారాయి.మున్సిపల్ ఫలితాల అనంతరం కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణులకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. "ఇది కేవలం టీజర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది" అంటూ ఆమె ఇచ్చిన వార్నింగ్, రాబోయే రోజుల్లో పోరు మరింత ముదురుతుందని సంకేతాలిచ్చింది. తెలంగాణ జాగృతి నెట్‌వర్క్‌ను ఇప్పుడు పూర్తిస్థాయి రాజకీయ శక్తిగా మార్చడం ద్వారా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ బీఆర్ఎస్ ఓట్లను చీల్చేందుకు ఆమె సిద్ధమవుతున్నారు.తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోటీ నెలకొన్న తరుణంలో, కవిత నేతృత్వంలోని కొత్త శక్తి 4 నుంచి 5 శాతం ఓట్లు చీల్చినా, అది బీఆర్ఎస్ అభ్యర్థుల పాలిట మరణశాసనమే అవుతుంది. ఒకే సిద్ధాంతం, ఒకే రకమైన ఓటు బ్యాంకు ఉన్నప్పుడు.. చీలిక అనేది ఎప్పుడూ మాతృ పార్టీకే నష్టం చేకూరుస్తుంది.రాజకీయాల్లో సానుభూతి అనేది ఒక శక్తివంతమైన ఆయుధం. కవిత తనపై వస్తున్న విమర్శలను ఎదుర్కుంటూనే, తనకంటూ ఒక స్వతంత్ర అస్తిత్వాన్ని సృష్టించుకుంటున్నారు. ఈ రాజకీయ యుద్ధంలో కవిత అధికారంలోకి వస్తారా లేదా అన్నది పక్కన పెడితే, బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ఆమె ప్రధాన కారకురాలిగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, కవిత వేస్తున్న అడుగులను గమనిస్తుంటే, రానున్న రోజుల్లో తెలంగాణలో చతుర్ముఖ పోరు తప్పదనిపిస్తోంది. ఒకవైపు అధికార కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటుంటే, మరోవైపు బీజేపీ తన ఉనికిని చాటుకుంటోంది. ఈ పరిస్థితుల్లో కవిత రూపంలో ఎదురవుతున్న ఈ సొంత ముప్పును బీఆర్ఎస్ ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఆమె చేసే విమర్శలు ఆమెకు సానుభూతిని కూడగట్టడమే కాకుండా, తనకంటూ ఒక స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని సృష్టిస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధంలో కవిత గెలుస్తారో లేదో కానీ, బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ఆమె ప్రధాన కారకురాలిగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయిసొంత గూటి నుంచే మొదలైన ఈ 'సింహ' గర్జనను గులాబీ దళం ఎలా తట్టుకుంటుందో వేచి చూడాలి.



BHARAT RASHTRA SAMITHI
BRS
భారత రాష్ట్ర సమితి

# సెక్స్ కోసం ప్రత్యేక దీవి.. ఎఫ్ స్టీన్ మాములోడు కాదు..

**న్యూయార్క్, ఫిబ్రవరి16( వెలుతురు):**
కొద్దిరోజులుగా అంతర్జాతీయ మీడియాలో ఎఫ్ స్టీన్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది.. అతడికి సంబంధించిన ఏవో ఫైల్స్ తెర పైకి వచ్చాయని.. వారంతా కూడా సమాజంలో పేరుపొందిన వ్యక్తులని.. వ్యక్తిగత భోగాల కోసం.. పద్ధతిలేని సుఖాల కోసం వారంతా అక్కడికి వచ్చేవారని.. ఎఫ్ స్టీన్ వారికోసం ఆ దీవిని అలా ఏర్పాటు చేశాడని ఇప్పుడు సరికొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.అమెరికా దేశస్థుల వ్యవహారాలు ప్రపంచానికి కొత్త కాదు. అప్పట్లో బిల్ గేట్స్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మోనిక లెవెన్స్ తో సాగించిన వ్యవహారం ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఆ తర్వాత అమెరికాలోని పేరుపొందిన వ్యక్తుల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం మొదలైంది. ఇప్పుడు ఈ ఫైల్స్ ద్వారా అమెరికాలో పేరుపొందిన వ్యక్తుల చీకటి వ్యవహారాలు మరింతగా తెలుస్తున్నాయి.ఎఫ్ స్టీన్ భూమ్మీద లేకపోయినప్పటికీ.. అతడు సాగించిన వ్యవహారాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఎఫ్ స్టీన్ అనేవాడు ఒక బ్రోకర్. వాడి లక్ష్యం ప్రపంచంలో ఉన్న ఆగర్భ శ్రీమంతులకు స్వర్గసుఖాలను అందించడం.. దానిని అతడు వృత్తిగా మార్చుకున్నాడు. ఎఫ్ స్టీన్ కు సెయింట్ జేమ్స్ అనే ఒక సొంత దీవి ఉండేది. దీనికి ఎపి స్టయిన్, పీడో ఫైల్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పీడో ఫైల్ అంటే.. కౌమార బాలికల పై ఉండే ఆకర్షణ కలిగి ఉండే ఒక రకమైన సైకో లక్షణం. ఎఫ్ స్టీన్ బ్రోకర్ పని చేసి భారీగా కూడపెట్టాడు. ఇతడికి బోయింగ్ 727 అనే సొంత విమానం ఉండేది. దీనికి అతడు లోలిటా ఎక్స్ ప్రెస్ అనే పేరు కూడా ఉండేది. లోలిటా అంటే కామంత కళ్ళు మూసుకుపోయిన ఒక మృగాడి వాంఛలు తీర్చే కౌమార బాలిక అని అర్థం.ఎఫ్ స్టీన్ కు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉండేవి. ప్రపంచ కుబేరులతో సాన్నిహిత్యం ఉండేది. వారికోసం అనేక ప్రాంతాలలో ఉన్న కౌమార బాలికలను ఎఫ్ స్టీన్ అక్కడికి తీసుకొచ్చేవాడు. వారంతా కూడా పేద కుటుంబాలకు చెందిన వారే.లోలిటా విమానంలో ప్రపంచ కుబేరులను అక్కడికి తీసుకెళ్లి.. కౌమార బాలికలతో దారుణమైన పనులు చేసి వచ్చేవారు. ఎఫ్ స్టీన్ కు ఉన్న పరిచయాల ద్వారా అనేకమంది అమ్మాయిలను ఇక్కడికి తీసుకొచ్చేవాడు. తద్వారా దీవిని ఒక భోగం మేళ గా మార్చేశాడు.ఈ బ్రోకర్ పని ద్వారా వచ్చిన డబ్బుతో అతడు అత్యంత విలాసవంతమైన జీవితం గడిపాడు. తర్వాత 2019లో అరెస్టు అయ్యాడు. జైల్లోనే అతడు కన్నుమూశాడు. కొందరేమో ఆత్మహత్య అని.. ఇంకొందరేమో ఈ రహస్యాలు మొత్తం బయటికి వస్తాయని భయంతో పెద్ద వ్యక్తులు అతడిని అంతం చేసి ఉంటారని.. ఇలా రకరకాల ప్రచారాలు వచ్చాయి.ఇక తాజాగా అమెరికా లోని జస్టిస్ విభాగం ఎఫ్ స్టీన్ ఫైల్స్ పేరుతో ఏకంగా 30 లక్షల డాక్యుమెంట్లను, 2000 పైగా వీడియోలను, 1,80,000 పైగా ఫోటోలను బయటపెట్టింది. అందులో బిల్ గేట్స్ కొంతమంది రష్యన్ కౌమార బాలికలతో వ్యవహారాలు సాగించాడని.. అందువల్లే ఆయనకు సుఖ రోగాలు కూడా వచ్చాయని ఆరోపణలు వినిపించాయి. అతడు తీరు నచ్చక మెలిందా విడాకులు కూడా ఇచ్చిందని ప్రచారం కూడా ఉంది.ఎఫ్ స్టీన్ బాగోతం బయటపడిన తర్వాత ప్రసిద్ధ మనుషుల వెనుక ఉన్న నీలి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత వాటికి ఖండనలు కూడా వచ్చాయి. సాధారణంగా మనం ఒకరిని ఆదర్శంగా తీసుకుంటే.. వారి మేధస్సును చూసి పొంగిపోతుంటాం. వారు సంపాదించిన డబ్బు చూసి ఆశ్చర్యపోతుంటాం. కానీ ఆ పెద్ద వ్యక్తుల ముసుగులు తీసి అసలు రూపాలు చూపిస్తుంటే ఆందోళన చెందుతాం. ఎఫ్ స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో బిల్ గేట్స్, ఇతర వ్యక్తుల అసలు రూపాలు వెలుగులోకి వచ్చాయి.ఎఫ్ స్టీన్ దీవి గురించి తెలిసిన తర్వాత.. ఇంకా అనేక విషయాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. పేద బాలికలను ఇక్కడికి తీసుకొచ్చేవారు. వారిని లోలిటా విమానంలో తిప్పేవారు. మసాజ్ థెరపీ ద్వారా బాలికలకు మాయమాటలు చెప్పేవారు. ఒక్కసారిగా వారిని ఈ కూపంలోకి లాగేవారు. ఇందులోకి వచ్చిన తర్వాత ఆ అమ్మాయిలకు బయటకు వెళ్లే అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు అమెరికా ప్రభుత్వం విడుదల చేస్తున్న ఫైల్స్ కేవలం ఫోటోలు ? వీడియోలు మాత్రమే కాదు.. ఆ బాలికల మౌన రోదన.



# 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్‌ల పెళ్లి


## మార్చి4న హైదరాబాద్‌లో రిసెప్షన్ అంటూ ప్రచారం






టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ– హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక్ అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్‌పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్ధమవుతుంది. రష్మిక – విజయ్‌లతో కలిసి పని చేసిన దర్శకులు, టెక్నీషియన్లు, సన్నిహితులు కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, స్టార్ హీరోలు హాజరవుతారనే అంచనాలు ఉన్నాయి.


# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం



ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# మార్చిలో రానున్న ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్, మాస్ అటిట్యూడ్ పోస్టర్‌లో హైలైట్ కావడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపైంది. గతంలో పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన గబ్బర్ సింగ్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించి పవన్ కెరీర్‌లో ప్రత్యేక స్థానం సంపాదించింది. అదే కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా మాస్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.




# ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక టైటిల్ వివాదాలు




సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అ÷–జబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన ద'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ కందుకూరి నటించిన 'చాయ్ వాలా' సినిమాకు కూడా సెన్సార్ కష్టాలు తప్పలేదు. ఈ టైటిల్ వాడకూడదని బోర్డు పట్టుబట్టడంతో, చిత్ర యూనిట్ తమ వర్కింగ్ టైటిల్ అయిన 'నవాబ్ కేఫ్'ను ఖరారు చేసింది. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఈ ఎమోషనల్ డ్రామా ఫిబ్రవరి 20న కొత్త పేరుతో థియేటర్లలోకి రానుంది. చిన్న సినిమాలకు టైటిల్ అనేది బ్రాండింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి సమయంలో సెన్సార్ బోర్డు నిబంధనలు చిన్న నిర్మాతలకు భారంగా మారుతున్నాయి.

# చిరంజీవి విశ్వంభర ట్రైలర్ ఎలా ఉండబోతుందో తెలుసా..?

ఈ ఏడాది మనశంకర వరప్రసాద్ గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి . ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న చిరు బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో నటిస్తోన్న సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభర . ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. చాలా కాలం క్రితమే సెట్స్‌పైకి వెళ్లిన ఈ సినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో అభిమానులు నిరాశకు లోనవుతున్నారు. తాజాగా వారికి కోసం ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.



రీసెంట్‌గా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని విశ్వంభర ట్రైలర్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసి అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. విశ్వంభర ట్రైలర్ రెడీ అయిందని.. విజువల్స్ తనకు స్టన్నింగ్‌గా అనిపించాయన్నాడు. ఇప్పటివరకు ప్రేక్షకులు చూసిన దాని కంటే పూర్తి భిన్నంగా ట్రైలర్, సినిమా ఉండబోతుందని చెప్పాడు. టీజర్‌పై ట్రోల్స్ రావడంతో మేకర్స్ ప్రస్తుతం సీజీ పోర్షన్లపై రీ వర్క్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభరలో చిరంజీవి, బాలీవుడ్ భామ మౌనీ రాయ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్‌ను షూట్ చేశారని తెలిసిందే.

# 'ధర్మస్థల నియోజవర్గం'లో శ్రష్టి వర్మ ఆటాపాటా!

సుమన్, సాయికుమార్, నటరాజ్, వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలు పోషిస్తున్న సినిమా 'ధర్మస్థల నియోజక వర్గం'. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. అతి త్వరలోనే మ్యూజికల్ ప్రమోషన్స్ ను ప్రారంభించబోతున్నామని మేకర్స్ తెలిపారు. అందులో మొదటగా ప్రముఖ కొరియోగ్రాఫర్, డాన్సర్ శ్రష్టి వర్మ నటించిన ఐటమ్ సాంగ్ ను విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. ఈ సినిమాతో ఐటమ్ గర్ల్ గా శ్రష్టి వర్మ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇస్తోందని, 'న్యాయం చేయరా దేవుడా' అంటూ సాగే ఈ పాటను ఇదే వారం రిలీజ్ చేస్తామని వారు అన్నారు. చిత్ర దర్శకుడు జై జ్ఞాన ప్రభ తోట మాట్లాడుతూ, 'ఒక డిఫరెంట్ పొలిటికల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా 'ధర్మస్థల నియోజకవర్గం' చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ చిత్రంలో సీనియర్ నటులైన సాయికుమార్, సుమన్‌తో పాటు యంగ్ హీరోస్ కూడా నటిస్తున్నారు. ప్రేక్షకులకు థ్రిల్ ఇచ్చేలా ఉత్కంఠ భరితమైన సన్నివేశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. డ్యాన్సర్ అండ్ కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఈ చిత్రంలో ఓ ఐటెం సాంగ్ తో ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు. ఈ సాంగ్‌లో శ్రష్టి వర్మ స్టెప్స్ అందరినీ కనువిందు చేయనున్నాయి. ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ అందించిన లిరిక్స్, స్టార్ సింగర్ సునీత ఆలపించిన పాటలు ఈ చిత్రానికి మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాయి. అన్ని హంగులతో ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేయనున్నాం' అని తెలిపారు.



# తొర్రూరులో ఇరు వర్గాల బాహాబాహీ

- పరస్పర నినాదాలతో స్వల్ప ఉద్రిక్తత
- బిఆర్ఎస్ ఆధిక్యాన్ని దెబ్బతీసిన ఎక్స్ అఫీషియో
- ఎర్రబెల్లిని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- రగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేసిన ఎస్పీ

**మహబూబాబాద్,ఫిబ్రవరి16( వెలుతురు):**

తెలంగాణలో మేయర్లు, డిప్యూటీ మేయర్‌లు, మున్సిపల్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక పక్రియ కొనసాగుతున్న వేళ పలుచోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్పష్టమైన మెజారిటీ ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నిక సజావుగా సాగుతోంది. కానీ హంగ్ వచ్చిన పలు మున్సిపాలిటీల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయా మున్సిపాలిటీల్లో పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకుపైఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో పలు మున్సిపాలిటీల్లో ఘర్షణలు, ఆందోళనలు జరిగాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ బీఆర్ఎస్‌కు మెజారిటీ వచ్చినా ఎక్స్‌అఫిషియో మెంబర్ల ఓట్లతో బలాలు సమానం అయ్యాయి. దాంతో ఇక్కడ డ్రా తీసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు భారీ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. ఫలితంగా పరిస్థితి ఉద్రిక్తమై రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యాలయానికి చేరుకోగా.. ఎర్రబెల్లి పీఏపై కొంతమంది కాంగ్రెస్ కార్తకర్తలు దాడికి పాల్పడ్డారు. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 చోట్ల గెలుపొందాయి. ఇక్కడ ఎక్స్‌అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలిద్దరూ కాంగ్రెస్ మద్దతుదారులు కావడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాలు సమానంగా మారాయి. దాంతో డ్రా ద్వారా ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. ఇదిలావుంటే వరంగల్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా కావ్య పేరు ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై చట్టపరంగా ముందుకెళ్తామని ఆ పార్టీ చెబుతోంది. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తొర్రూరులో ఓటు హక్కు వినియోగించుకునేందకు రాగా.. అధికారులు అడ్డుకున్నారు. రాజ్యసభ సభ్యులు తమకు ఓటు ఉన్న ప్రాంతంలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆయనను ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు వేసేందుకు అనుమతించ లేదు. దాంతో ఆయన ఈ అంశంపై కోర్టుకు వెళ్తానని చెప్పారు. దీంతో మున్సిపల్ చైర్మన్ ఎన్నికల వేళ తొర్రూరులో హైటెన్షన్ నెలకొంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణుల వ్యతిరేక నినాదాలతో మున్సిపల్ ఆఫీసు ప్రాంగణం హోరెత్తుతోంది.భారీ జనసమీకరణకు ప్లాన్ చేసింది బీఆర్ఎస్. ఈ క్రమంలో మున్సిపల్ ఆఫీసు దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ఇరు వర్గాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ పోలీసులను సైతం తోసుకుంటూ మున్సిపల్ ఆఫీసు లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితి అదుపు తప్పనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్ అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. ఎవ్వరు కూడా అక్కడ ఉండకుండా వెనక్కి పంపించారు. అక్కడే ఉంటే లాఠీ చేయాల్సి వస్తుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలను హెచ్చరించారు. అలాగే అక్కడికి వచ్చిన యశశ్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డిని కూడా ఎస్పీ వెన్నక్కి పంపించారు. ఆమె కారు దిగకుండానే వెనక్కి వెళ్లిపోయారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాత్రం మున్సిపల్ ఆఫీసుకు అనుమతించారు.



# జగిత్యాలలో కుదిరిన సయోధ్య

- మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా సమిండ్ల వాణిని ఎంపిక
- వైస్ ఛైర్మన్ పదవికి పర్వీన్‌కు అవకాశం




**జగిత్యాల, ఫిబ్రవరి16( వెలుతురు):**

తాజా.. మాజీ ఎమ్మెల్యేల మధ్య అధిపత్య పోరు నెలకొన్న వేళ.. జగిత్యాల మున్సిపాలిటీ పీఠంపై సస్పెన్స్ వీడింది. జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పీఠం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే పార్టీ అధిష్ఠానం కేటాయించింది. ఇరువర్గాలతో సిఎం రేవంత్ మాట్లాడి సయోధ్య కుదిర్చినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే వర్గానికి ఛైర్‌పర్సన్ పీఠం దక్కింది. దాంతో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఆయన వర్గానికి చెందిన సమిండ్ల వాణిని ఎంపిక చేశారు. అలాగే వైస్ ఛైర్మన్ పదవి మాజీమంత్రి జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించింది. దీంతో వైస్ ఛైర్మన్ పదవికి పర్వీన్‌ను ఎన్నుకున్నారు. మరోవైపు జెడ్పీ, మార్కెట్ కమిటీ పదవులను జీవన్‌రెడ్డి వర్గానికి కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము సైతం కష్ట పడ్డామంటూ జీవన్‌రెడ్డితోపాటు ఆయన వర్గం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు జీవన్ రెడ్డి వర్గానికి వైస్ ఛైర్మన్ పదవిని కేటాయించారు. దీంతో ఇరువర్గాలు ప్రస్తుతానికి శాంతించినట్లు ఒక చర్చ సాగుతోంది.

# విశాఖ బీచ్‌లో విషాదం

- అలల ధాటికి కొట్టుకు పోయి విద్యార్థి మృతి




**విశాఖపట్టణం,ఫిబ్రవరి16( వెలుతురు):**

విశాఖ సాగర తీరంలో ఆదివారం విషాదం నెలకొంది. బీచ్‌లో సరదాగా స్నానానికి దిగిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మదిలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం రుషికొండ బీచ్‌కు వెళ్లారు. రేడిసన్ బ్లూ రిసార్ట్ వెనుక ఉన్న సముద్రతీరంలో ఐదుగురు స్నానానికి దిగారు. వీరిలో పి.అరవింద్ కృష్ణ (21) అలల తాకిడికి ఒక్కసారిగా కొట్టుకుపోయాడు. గమనించిన అతని స్నేహితుడు రాజీవ్.. అరవింద్‌కృష్ణను కాపాడే ప్రయత్నంలో అతను కూడా నీటిలో మునిగిపోయాడు. స్పందించిన బ్లూ బీచ్ లైఫ్ గార్డ్ సిబ్బందితోపాటు బోటింగ్ యాజమాన్యం ఇద్దరినీ రక్షించి ఒడ్డుకు చేర్చారు. అపస్మారక స్థితిలో ఉన్న అరవింద్‌కృష్ణను అంబులెన్స్‌లో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అరవింద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి స్వస్థలం రాజమండ్రి. రాజీవ్ అనే విద్యార్థి క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పాలనలో మెరుగైన సేవలే లక్ష్యం

- ఆర్టీజిఎస్ ద్వారా సేవల విస్తృతి
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు వివరణ

**అమరావతి, ఫిబ్రవరి16(వెలుతురు):**



మానవజీవనాన్ని మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్టీజీఎస్ అందిస్తోందని చెప్పారు. ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్టీజీఎస్ ద్వారా ఇవాళ పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల బలోపేతానికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు. సమగ్ర స్థిర అభివృద్ధి కోసం ఫౌండేషన్ సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోందని పవన్ తెలిపారు. సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. ఆంధప్రదేశ్ పర్యటనకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించిన సంగతి తెలిసిందే. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆయన పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

# 10 ఏళ్లలో మూడింతలైన యూపీ బడ్జెట్

**లక్నో, ఫిబ్రవరి16(వెలుతురు):**

యోగి ఆదిత్యనాథ్.. పరిచయం అక్కరలేని పేరు. కరుడుగట్టిన హిందుత్వవాది. కుహానా లౌకికవాదులకు మొగుడు. దేశభక్తులు, మహిళా పక్షపాతి. కామాధులపైకి బుల్డోజర్లు నడిపిన ముఖ్యమంత్రి. సంచల నిర్ణయాలతో ఉత్తరప్రదేశ్‌లో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది యోగి ప్రభుత్వం. ఈ క్రమంలో మరో రికార్డు సృష్టించింది. రాష్ట్ర చరిత్రలో అరుదైన రికార్డు నెలకొన్పింది.యూపీలో యోగి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాదితో పదేళ్లు పూర్తి చేసుకుంటుంది. అయితే ఆర్థిక మంత్రులు మారినా.. యోగి ప్రభుత్వంమే 2017?18 నుంచి 2026?27 వరకు వరుసగా 10 ఆర్థిక బడ్జెట్లు ప్రవేశపెట్టడం ద్వారా ఏకైక రికార్డు సృష్టించింది.చివరి బీజేపీ యేతర బడ్జెట్ రూ.3.4 లక్షల కోట్లు. అప్పటి ఆర్థిక మంత్రి అఖిలేష్ యాదవ్ ప్రవేశపెట్టారు. ఇక ప్రస్తుతం యోగి పాలనలో 2026?27కి రూ.9.13 లక్షల కోట్లు సుమారు మూడు రెట్లు పెరుగింది. ఆర్థిక స్థిరత్వం, పెట్టుబడుల ద్వారా ఈ ఎదుగుదల సాధ్యమైంది.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రామీణ ఉపాధి, రవాణా, ఆసుపత్రులు, రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు. రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, పారిశ్రామిక ప్రాంతాలు, ఆరోగ్య సౌకర్యాలు మెరుగుపడ్డాయి.అఖిలేష్ యాదవ్ పాలన తర్వాత యోగి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. పెరిగిన బడ్జెట్‌లు రాష్ట్రాన్ని దేశ ఆర్థిక శక్తిగా మార్చాయి. ఉపాధి, మౌలిక సదుపాయాలపై దష్టి దీర్ఘకాల ప్రయోజనాలు ఇస్తాయి. ఈ రికార్డు పాలనా స్థిరత్వానికి, ప్రణాళికా బద్ధతకు చిహ్నం.

# హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?'

- చంద్రబాబును పలకరించిన గేట్స్



**అమరావతి,ఫిబ్రవరి16( వెలుతురు):**

గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమవారం ఏపీ పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్.. అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్ గేట్స్‌ను ఆహ్వానించారు. చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?' అంటూ సీఎం చంద్రబాబును అడిగారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి.. తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు. ఆపై రియల్ టైమ్ గవర్నెన్స్ సేవలను బిల్ గేట్స్ పరిశీలించారు. ఆపై బిల్ గేట్స్ సహా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సాంకేతిక సాగు సహా తదితర ప్రాజెక్టుల గురించి వివరించనున్నారు సీఎం, అధికారులు. ప్రత్యేకించి గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి సర్కార్ వివరించనుంది. సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత, అనిత, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్య కుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ హాజరయ్యారు. అలాగే, వివిధ శాఖల విభాగాధిపతులు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.

# బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

- పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం
- ఎక్స్ వేదికగా ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి16( వెలుతురు):**

గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.




నమస్తే,

ఫిబ్రవరి 17న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహార దీక్షకు మద్దతు తెలపండి.

రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు పూనుకుంది. దీనికి మీరు హాజరై మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...
యం.వి.రమణ, రాష్ట్ర అధ్యక్షులు
బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com